www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
05.09.2024
సంపుటి:2 సంచిక:313

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



# దీప్తి జీవాంజీకి పారాలింపిక్స్ లో కాంస్యం

- తొలి తెలుగు క్రీడాకారిణిగా తెలంగాణ అథ్లెట్ దీప్తి జీవాంజీ రికార్డు
- స్వగ్రామంలో సంబురాలు

**విశాలభారతి,వెబ్ డెస్క్:**

పారిస్ పారాలింపిక్స్ లో దీప్తి జీవాంజీ కాంస్య పతకం సాధించడంపై వరంగల్ జిల్లాలో సంబురాలు జరిగాయి. దీప్తి విజయాన్ని హర్షిస్తూ ఆమె స్వగ్రామంలో గ్రామస్థులు, పాఠశాల నిర్వాహకులు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఓరుగల్లు(వరంగల్) జిల్లా నుంచి పారా ఒలింపిక్స్ చరిత్రలో పతకం సాధించిన తొలి తెలుగు క్రీడాకారిణిగా తెలంగాణ అథ్లెట్ దీప్తి జీవాంజీ రికార్డు సృష్టించింది. మంగళవారం(సెప్టెంబర్ 03)న రాత్రి పారిస్లో జరిగిన 400 మీటర్ల టీ20 విభాగం ఫైనల్లో దీప్తి 55.82 సెకన్లలో లక్ష్యాన్ని ఛేదించి మూడో

..మిగతా 2 లో

# జమ్ముకశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కృషి



- ఇండియా కూటమిని అధికారంలోకి తెస్తాం
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ హామీ
- లోక్‌సభ ఎన్నికల తర్వాత మోదీలో విశ్వాసం సన్నగిల్లింది
- త్వరలోనే మోదీని, బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించుతాం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

జమ్ముకశ్మీర్‌లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కృషిచేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. జమ్ములోని రాంబన్ జిల్లా బనిహాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. జమ్ముకశ్మీర్ రాష్ట్ర హోదాను బీజేపీ లాగేసుకుందని విమర్శించారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న రాహుల్, ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితిని 40 ఏళ్లకు పెంచుతామని తెలిపారు. ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరిస్తామన్న ఆయన పాలనలో మిత్రపక్షాలను కలుపుకుని ముందుకుసాగుతామని పేర్కొన్నారు.

అధికారంలోకి వచ్చాక జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు మొదటి అడుగు వేస్తాం. ఎన్నికలకు ముందే మీకు రాష్ట్ర హోదా రావాలని మేం కోరుకున్నాం. రాష్ట్ర హోదా వచ్చిన తర్వాత ఎన్నికలు జరగాలని భావించాం. కానీ బీజేపీ అలా అనుకోవడం లేదు. మొదట ఎన్నికలు, తర్వాత రాష్ట్ర హోదా అంశం ఆలోచిద్దాం అని బీజేపీ అనుకుంటోంది. ఏదీ ఏమైనా సరే జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను మేం సాధిస్తాం. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాల్సిందేనని ఇండియా కూటమి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతుందని రాహుల్ గాంధీ అన్నారు.

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల అనంతరం ప్రధాని నరేంద్ర మోదీలో విశ్వాసం సన్నగిల్లిందని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో పాటుగా వారి కార్పొరేట్ మిత్రులు నడుపుతున్నారని

..మిగతా 2 లో

# కాంగ్రెస్‌లోకి రెజ్లర్లు

- రాహుల్ సమక్షంలో వినేశ్ ఫోగాట్, బజరంగ్ పునియా కాంగ్రెస్‌లో చేరిక
- హర్యానా ఎన్నికల్లో పోటీకి రాహుల్ ఆఫర్



..మిగతా 3 లో

# మావోయిస్ట్ అగ్రనేత కన్నుమూత


- మాచర్ల ఏసోబ్ అలియాస్ జగన్ అలియాస్ దాదా రణదేవ్ మృతి
- ధృవీకరించిన ఛత్తీస్‌గఢ్ పోలీసులు ..ఆయనపై రూ.25 లక్షల రివార్డు
- మొత్తం ఎన్‌కౌంటర్ లో 9మంది మృతి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మావోయిస్ట్ అగ్రనేత, మొదటి తరం నాయకుడు మాచర్ల ఏసోబ్ అలియాస్ జగన్ అలియాస్ దాదా రణదేవ్ మృతి చెందినట్టుగా పోలీస్ వర్గాలు చెబుతున్నాయి. కేంద్ర కమిటీ సభ్యుడుగా, సెంట్రల్ ఆర్మీ ఇంచార్జ్‌గా, మహారాష్ట్రఛత్తీస్‌గఢ్ సరిహద్దు ఇంఛార్జ్‌గా ఉన్న ఆయన మృతి చెందినట్లు సమాచారం. ఏసోబ్ హనుమకొండ జిల్లా టేకులగూడెం వాసి అని ఛత్తీస్‌గఢ్ పోలీస్ అధికారులు చెబుతున్నట్టు సమాచారం. మంగళవారం జరిగిన



..మిగతా 2 లో



# రాష్ట్రంలో మరో ఐదురోజులు అతిభారీ వర్షాలు

- హెచ్చరించిన ఐఎండీ.. ఆరెంజ్ అలెర్ట్ జారీ
- యానం, ఉత్తరాంధ్ర పరిసరాల్లో అల్పపీడనం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా వరదలు పోటెత్తాయి. చెరువులు జలకళను సంతరించుకోగా.. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాలకు సంభవించిన

..మిగతా 2 లో



# రైతులకు ఉచితంగా సోలార్ పంప్ సెట్స్

- కొండారెడ్డి గ్రామం నుంచే పైలట్ ప్రాజెక్ట్
- విద్యుత్ ఒక్క క్షణం కూడా పోవద్దు
- ఆ విధంగా అధికారులు సిద్ధం కావాలి
- సోలార్ సిలిండర్ విధానం తీసుకురావాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

..మిగతా 3 లో




# కేసీఆర్ ఎక్కడ?

- అదృశ్యమయ్యారా? ఫామ్ హౌస్ లో ఉన్నారా?
- కేసీఆర్ కనిపించడం లేదంటూ పోస్టర్లు
- అధికారం పోవడంతో పార్టీ ఇమేజ్ డ్యామేజ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా సాధించుకున్న పార్టీ బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో అన్నీ విధాలుగా పార్టీ ఇమేజ్ డ్యామేజ్ అవుతూనే ఉంది. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన కారు గుర్తు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ చాలా రోజులుగా పబ్లిక్ లోకి రావడం మానేశారు. కొద్ది రోజుల క్రితమే కేసీఆర్ కుమార్తె కవిత జైలు నుంచి విడుదలై వచ్చిన తర్వాత ఆమెను కలిసిన కేసీఆర్ అప్పుడే మీడియాలో ప్రత్యక్షమయ్యారు. ప్రస్తుతం ఆయన ఫ్యామ్ హౌస్ లోనే ఉంటున్నారా లేక హైదరాబాద్ లో ఉంటున్నారా అనే విషయం మాత్రం తెలియదు. అసెంబ్లీ, పార్లమెంట ఎన్నికల్లో పార్టీ పరాజయం పాలైన తర్వాత ఆయన మీడియాకు ముఖం చాటేశారనే విమర్శలున్నాయి. చివరకు అసెంబ్లీ సమావేశాల్లో కూడా పాల్గొనలేదు. ప్రస్తుతం కేసీఆర్ పేరుతో సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ కనబడుట లేదు. ఇది మేం అంటున్న మాట కాదు నగరంలో పలుచోట్ల ఆయన కనిపించడం లేదని వెలసిన పోస్టర్లు చెబుతున్నాయి. రెండు సార్లు అధికారం ఇచ్చిన ప్రజలు వరదల్లో ఇబ్బందులు పడుతుంటే పత్తాలేని ప్రతిపక్షనేత అంటూ వాల్ పోస్టర్లు వేశారు. అయితే ఇవన్నీ ఎక్కడా వేసినవి కాదని తెలుస్తోంది. కేవలం ఖమ్మం, తెలంగాణలో సంభవించిన వరదలతో జనం అవస్థతలు పడుతుంటే కూడా కేసీఆర్ స్పందించలేదని సోషల్ మీడియాలో ఈ తరహా ప్రచారం చేస్తున్నారు కొందరు. తెలంగాణ వరద విపత్తు సహాయం కింద బీఆర్ఎస్ ఎంపీలు,

..మిగతా 2 లో



..మిగతా 2 లో

## వరద బాధితులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల,ఎంపీల ఒక నెల జీతం విరాళం

- బాధితులను చూస్తే కళ్లలో కన్నీళ్లు ఆగలేదు
- నిత్యావసర సరుకులను సిద్దిపేట నుంచి పంపిస్తాం
- సహాయం చేయడానికి అందరు ముందుకు రావాలి
- మాజీమంత్రి హరీశ్ రావు



# మేడారం అడవుల్లో గాలివాన బీభత్సం

- 50 వేల చెట్లు నేలమట్టం
- టోర్నడోల్లాంటి బలమైన సుడిగాలులు
- విచారణకు ఆదేశించిన మంత్రి సీతక్క
- సమగ్ర విచారణ జరుపుతున్నట్లు అటవీ అధికారులు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో సుమారు 50 వేల చెట్లు నేలమట్టమయ్యాయి. 200 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో పెద్దఎత్తున గాలిదుమారం, సుడిగాలుల బీభత్సంతో మహా వృక్షాలు సైతం చిగురుటాకుల్లా రాలిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 1న పరిశీలనకు వెళ్లిన అధికారులు.. ఈదృశ్యాలను చూసి, షాక్‌కు గురయ్యారు. అయితే.. టోర్నడోల్లాంటి బలమైన సుడిగాలులే ఈ స్థాయిలో చెట్లను కూల్చివేస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ‘‘టోర్నడోలు ఒక స్పష్టమైన మార్గంలో వెళ్తాయి.

..మిగతా 2 లో




# మానవత్వం ప్రదర్శించాల్సిన సమయమిది

- వరద బాధితులకు అందరూ అండగా ఉండాలి
- ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

వరద బాధితులను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని ముఖ్యమంత్రి

..మిగతా 2 లో



# ప్రభుత్వం మారినా పోలీసుల తీరు మారలేదు

- ప్రోటోకాల్ పాటించడం లేదని స్పీకర్‌కు ఫిర్యాదు
- డీసీపీ, ఏసీపీలపై చర్యలు తీసుకోవాలి
- మమ్మల్ని గుర్తు పట్టనివారు మాకు ఎలాంటి రక్షణ కల్పిస్తారు
- కొందరు అధికారులు శత్రువుల ముందు బలహీనపరుస్తున్నారు
- ఎమ్మెల్యే వేముల వీరేశం ఆగ్రహం

..మిగతా 2 లో

# జమ్ముకశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కృషి

**మొదటిపేజీ తరువాయి**

ఆరోపించారు. మోదీ కార్పొరేట్ మిత్రులైన అదానీ, అంబానీల పేర్లను లోక్ సభలో వాడకూడదని అన్నార ని గుర్తుచేశారు. అందుకని వారిని A1 A2 పేర్లతో సం భోదించినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వం 'మేము ఇద్దరు, మా ఇద్దరు' అనుకుంటుందని ఎద్దేవా చేశారు. మోదీ, షా, అంబానీ, అదానీ ఈ నాలుగు శక్తులే ప్రభుత్వాన్ని నడుపుతున్నాయని ఆరోపించారు. బిలియనీర్లకు లబ్ధి చేకూర్చడం కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని రద్దు చేశారని మండిపడ్డారు. అనంతరం జమ్ముకశ్మీర్ రాష్ట్ర హోదాతో దోచుకున్నారని రాహుల్ విమర్శించా రు.మేము కులగణన కోసం డిమాండ్ చేస్తే, మోదీ కులాల వారీగా జనాభా గణన జరగదని చెప్పారు. ఇండియా కూటమి పట్టుబట్టింది. ఇప్పుడు ఆర్ఎస్ఎ స్ సైతం కులగణనను సమర్థించింది. లేటరల్ ఎంట్రీ విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాం. దీంతో మోదీ భయపడ్డారు. మొన్నటి ఎన్నికల్లో మోదీ ఛాతీ విశాలంగా ఉండేది. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. దీంతో మోదీని సైకలాజికల్‌గా ఫినిష్ చేశాం. త్వరలోనే మోదీని, బీజేపీని ప్రభుత్వాన్ని గద్దెదించుతాం అని రాహుల్ గాంధీ తెలిపారు.జమ్ముకశ్మీర్లోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో (సెప్టెంబరు 18న తొలి విడత, సెప్టెంబరు 25న రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత) పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబరు 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# మావోయిస్ట్ అగ్రనేత కన్నుమూత

**మొదటిపేజీ తరువాయి**

ఎన్‌కౌంటర్‌లో అతడు మృతి చెందాడని దంతేవాడ పోలీసులు చెబుతున్నారు. కాగా ఆయన మరణంపై మావోయిస్ట్ పార్టీ అధికారికంగా ఇంతవరకు ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు. మాచర్ల ఏసోబ్ మరణించారంటూ వస్తున్న వార్తలతో ఆయన స్వగ్రామం టేకులగూడెంలో విషాదం అలుముకుంది. కాగా మంగళవారం ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులకు భారీ ప్రాణ నష్టం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు మాచర్ల ఏసోబ్‌పై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌తో మొత్తం 9 మంది చనిపోయారు. మృతుల పేరు, రివార్డు వివరాలను పోలీసులు ప్రకటించారు.కాగా ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడలో మంగళవారం ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లో భారీగా మావోయిస్టులు ఉన్నారంటూ సమాచారం అందడంతో ఆయా ప్రాంతాల్లో పోలీసులు కూబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో మావోయిస్టులు, పోలీసుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు చనిపోవడంతో పాటు ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో 303 సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్, 12 తుపాకులు లభ్యమయ్యాయని పోలీసులు తెలిపారు

# కేసీఆర్ ఎక్కడ?

**మొదటిపేజీ తరువాయి**

ఎమ్మెల్యేలు ఒక నెల జీతం సీఎం రిలీఫ్ ఫండ్ కు అందజేస్తామని ప్రకటించారు. అయినా సోషల్ మీడియా కేసీఆర్ ఎందుకు దీనిపై స్పందించడం లేదనే చర్చ జరుగుతోంది. కేసీఆర్ అధికారం చేజారిపోయిన తర్వాత నుంచి పెద్దగా జనం మధ్యలోకి రావడం లేదు. అలాంటి నాయకుడిపై ఇప్పుడే కాదు గతంలో కూడా గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు తమ ఎమ్మెల్యే కనిపించడం లేదంటూ ఒకసారి సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేశారు. ఆ తర్వాత ఉచిత కరెంట్ విషయంలో..24 గంటల విద్యుత్ విషయంలో కూడా కేసీఆర్ పేరుతో సోషల్ మీడియాలో పోస్టర్లు వేసినట్లుగా ప్రచారం జరిగింది. నగరంలోని మెట్రో పిల్లర్స్, మెట్రో స్టేషన్ గోడలు, కనిపించిన చోటల్లా వాల్ పోస్టర్ల స్టైల్లో సోషల్ మీడియా ప్రచారాన్ని చేపట్టింది. ఆ తర్వాత ఉచిత కరెంట్ విషయంలో..24 గంటల విద్యుత్ విషయంలో కూడా కేసీఆర్ పేరుతో సోషల్ మీడియాలో పోస్టర్లు వేసినట్లుగా ప్రచారం జరిగింది. నగరంలోని మెట్రో పిల్లర్స్, మెట్రో స్టేషన్ గోడలు, కనిపించిన చోటల్లా వాల్ పోస్టర్ల స్టైల్లో సోషల్ మీడియా ప్రచారాన్ని చేపట్టింది. లేత పింకీలు, ముదురు పింకీలు, పెయిడ్ పింకీలు, ఫేక్ పింకీలు, పకోడీ పింకీలు.... అందరూ ఎక్కడ సచ్చార్రా.. మన దొర కనిపిస్తలేదంట, దబ్బున బయటకు రండ్రా, వెతుకుదాం! అని వెటకారంతో కూడిన కామెంట్ షేర్ చేశారు. ఇప్పుడు ఈఫోటోలు మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి.



# మేడారం అడవుల్లో గాలివాన బీభత్సం

**మొదటిపేజీ తరువాయి**

కుప్పకూలిన చెట్లు కూడా ఒకవైపే పడి ఉన్నాయి. భారీ వృక్షాలు కూడా నేలకొరగడాన్ని బట్టి.. కనీసం గంటకు 120 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులే దీనికి కారణమై ఉండొచ్చు'' అని వివరించారు. అయితే 50 వేల చెట్లు ఒకేసారి నేలకొరగడంపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై డీఎఫ్‌వో రాహుల్ జావేద్ నేతృత్వంలోని బృందం ఉపగ్రహ డేటా, భారత వాతావరణ శాఖ(ఐఎండీ), నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ఎస్‌సీ)తో కలిసి పరిశీలన జరుపుతోంది. మంగళవారం ఆయన.. సీసీఎఫ్ ప్రభాకర్‌తో కలిసి తాడ్వాయ్‌మేడారం అడవుల్లో నేలమట్టమైన చెట్లను పరిశీలించారు.భారీ వర్షాలు, వరదలు సహజమే. కానీ ఈసారి వచ్చిన వరదలు మాత్రం తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేశాయి. నాలుగు రోజులైనా ఇంకా వేలాది గ్రామాలు జల దిగ్బంధనంలోనే ఉన్నాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో భారీగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించాయి. అయితే మనుషులు, పశు పక్ష్యాదులే కాదు పచ్చని చెట్లను కూడా వాయుగుండం మొదలుతోసహా నరికేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో చాలా చోట్ల 20సెంటీమీటర్ల పైనే ఈసారి వర్షపాతం నమోదైంది. ములుగు జిల్లా తాడ్వాయ్ లో 25సెంటీమీటర్ల వర్షపాతం కురిసింది.శనివారం వచ్చిన ఈదురుగాలులకు అభయారణ్యంలోని తాడ్వాయి, ఏటూరునాగారం అటవీ ప్రాంతాల్లో భారీ మొత్తంలో చెట్లు విరిగిపడ్డాయి. అధిక వేగంతో గాలులు సంభవించి అడవుల్లోని చెట్లు దెబ్బతిన్నాయి. తాడ్వాయిమేడారం రహదారికి ఇరువైపులా దాదాపు 3 కిలోమీటర్ల మేర ఏపుగా పెరిగిన చెట్లు పర్యాటకులను రారమ్మంటూ ఆహ్వానిస్తాయి. కానీ ఇప్పుడు ఎక్కడ చూసినా సగం నరికేసినట్లుగా ఉండే చెట్లే ఎక్కువుగా కనపడుతున్నాయి. దాదాపు యాభైవేల చెట్లు నేటమట్టమైనట్లు అటవీ శాఖ అధికారులు అంచనా వేశారు. ఏటూరునాగారం మండలం, తాడ్వాయి మండలాల్లా కేవలం రెండు గంటల్లోనే టోర్నాడా రీతిలో గాలులు వీచి పచ్చని చెట్లను పడగొట్టాయ్. ఈదురు గాలుల కారణంగా జరిగిన నష్టాన్ని పూర్తి స్థాయిలో అటవీ శాఖాధికారులు అంచనా వేస్తున్నారు. ఎంతమేర నష్టం వాటిల్లిందో తెలుసుకునేందుకు అధికారులు సర్వే చేపట్టారు. డ్రోన్ కెమెరాల సాయంతోనూ ఏ మేరకు అడవి దెబ్బతిన్నదీ తెలుసుకుంటున్నారు. పచ్చని చీర పరిచినట్లుగా కనిపించే ఈ అటవీ ప్రాంతాల్లో దాదాపు 40 నుంచి 50 రకాల చెట్లు ధ్వంసమైనట్లు గుర్తించారు. గతంలో ఎప్పుడూ ఇంత భారీగా చెట్లు పడిన ఘటనలు లేకపోవడంతో ప్రభుత్వం దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. చెట్లు ఇంత భారీగా నేలమట్టవడం ఇదే ప్రాంతంలో జరగడం తొలిసారి. కారణాలను తెలుసుకునేందుకు ఎన్ఆర్ఎస్సీ(నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్), ఐఎండీ(భారత వాతావరణ శాఖ) శాఖలను అటవీశాఖ అధికారులు ఇప్పటికే సంప్రదించారు. కచ్చితంగా తెలుసుకునేందుకు. శాటిలైట్ ద్వారా ఆరోజు ఎంత వేగంతో గాలులు వీచాయి గాలులే కాకుండా ఇంకేదైనా కారణం ఉందా? అనే అంశంపై శోధన జరుపుతున్నారు.ములుగు జిల్లాలో 500 ఎకరాల్లో చెట్లు నేలకొరగడంపై మంత్రి సీతక్క ఆరా తీశారు. విషయం తెలిసిన వెంటనే పీసీసీఎఫ్, డీఎఫ్ఓలతో ఫోన్లో మాట్లాడారు. లక్షచెట్ల వరకు నేలకూలడంపై సీతక్క విస్మయం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. డ్రోన్ కెమెరాల సాయంతో నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

# పశువుల కాపరి నుంచి డాక్టరేట్ వరకు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

- పేదరికం వల్ల బాల కార్మికుడిగా మారి
- చదువు మీద ఆసక్తితో తిరిగా బడిలో చేరి
- పట్టుదలతో చదివి డాక్టరేట్ పట్టా సాధించి
- అందరికి ఆదర్శంగా నిలుస్తోన్న ఆర్ఎన్ శంకర్

జీవితం వడ్డించిన విస్తరి కాదు అతడికి. చదువు విలువ అంతగా తెలియని కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన అతడికి చదువుకోవడం అంటే అంత ఈజీ కాదు. ముక్కుపచ్చలారని వయసులో పేదరికం తనని ఓ పశువుల కాపరిగా మార్చింది. చదువుకోవాలన్న తన కోరికను చంపేసి బడికి దూరం చేసింది. బాల కార్మికుడిగా మార్చి బతుకును అంధాకారం చేసింది. అయితే చదువుకోవాలన్న తపన ముందు తన పేదరికం ఓడిపోయింది. పట్టుదల తనను బడి గేట్ ను తెరిచి ఉస్మానియా యూనివర్సిటీ వరకు తీసుకెళ్లింది. కట్టె పట్టుకొని పశువులను కాసిన అతడి చేతికి డాక్టరేట్ పట్టాను అందించి సగర్వంగా నిలబెట్టింది. మనిషి తలచుకుంటే సాధించలేనిదేది ఉండదు అన్న మాటకు 'ఆర్ఎన్ శంకర్'ను సజీవ సాక్ష్యంగా మన ముందు ఉంచింది. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన ఆర్ఎన్ శంకర్ గురించి తెలుసుకోవడం ప్రతి విద్యార్థికి అవసరం. ఇంతకి ఎవరీ శంకర్..?

**పీజీలో స్టేట్ టాప్ ర్యాంక్ సాధించి..**

చదువు మీద ఉన్న ఇష్టంతో అక్షరాలతో దోస్తీ చేస్తూ శంకర్ టెన్త్, ఇంటర్, డిగ్రీ, బీఎడ్ పూర్తి చేశాక యూనివర్సిటీలో పీజీ చేయాలని అనుకున్నాడు. ఈ క్రమంలోనే ఆయన ఎకనామిక్స్ లో ఓయూ, కేయూ పీజీ ప్రవేశ పరీక్షలు రాశాడు. రెండింటిలోనూ టాప్ ర్యాంక్ సాధించాడు. ఓయూ పరీక్షలో స్టేట్ 16వ ర్యాంక్ సాధించగా కేయూ పరీక్షలో స్టేట్ టాప్ ర్యాంక్ సాధించి ఔరా అనిపించుకున్నాడు. అయితే పీజీ కోసం ఆయన ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియానే ఎంచుకున్నాడు. ఎంఏ ఎకనామిక్స్ లో చేరిన ఆర్ఎన్ శంకర్ జీవితాన్ని ఉస్మానియా యూనివర్సిటీ తీవ్ర ప్రభావితం చేసింది. జీవితంలో గెలవాలంటే చదువొక్కటే చాలదని హక్కుల సాధనకు పోరాటం ఓ మార్గమని శంకర్ తెలుసుకున్నాడు. ఓ వైపు విద్యార్థిగా పాఠాలు చదువుతూనే మరోవైపు విద్యార్థుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ విద్యార్థి నాయకుడిగా ఎదిగాడు. చదువుపోరాడు అనే నినాదంతో విద్యారంగ సమస్యలతో పాటు రైతు, కార్మిక, సామాజిక ఉద్యమాల్లో పాల్గొంటూ సమరశీల పోరాటాలకు నాయకత్వం వహించాడు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహిస్తూ జైలుకు కూడా వెళ్లాడు. నాటి నుంచి నేటి దాకా ఓయూ క్యాంపస్ లో విద్యార్థుల సమస్యల పట్ల దశాబ్దం కాలంకు పైగా అలుపెరుగని పోరాటం చేశాడు. ఈ క్రమంలో ఎన్నో కష్టనష్టాలను అనుభవించాడు. ఎంఏ ఎకనామిక్స్ పూర్తి చేసిన తర్వాత హెచ్ డీ ఎకనామిక్స్ కోర్సులో చేరాడు. తాజాగా ఎకనామిక్స్ లో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టాను అందుకుని ఆదర్శంగా నిలిచాడు.





**వామపక్ష భావజాలం వైపు ఆకర్షితుడై..**

తను పెరిగిన వాతావరణమో ఏమో తెలియదు గానీ చిన్నప్పటి నుంచే ఆర్ఎన్ శంకర్ ఉద్యమాలు, పోరాటాలకు ఆకర్షితుడయ్యాడు. పదో తరగతి చదువుతున్న సమయంలోనే విద్యార్థి సమస్యల పట్ల తన గళాన్ని వినిపించాడు. ఆత్మకూర్ గవర్నమెంట్ కాలేజీలో ఇంటర్ లో జాయిన్ అయ్యాక వామపక్ష విద్యార్థి రాజకీయాలకు ఆకర్షితుడయ్యాడు. డిగ్రీ, బీఎడ్ లో మంచి విద్యార్థి నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడు. విద్యార్థి సమస్యల గురించి పోరాడుతూ పలుమార్లు జైలుకు కూడా వెళ్లి వచ్చాడు. ఇక పీజీ కోసం ఉస్మానియాలో జాయిన్ అయిన శంకర్.. క్యాంపస్ లో ఏఐఎస్ఎఫ్ సంఘం నాయకుడిగా విద్యార్థి సమస్యల పట్ల సమరశంఖం పూరించాడు. తర్వాత ఓయూ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శిగా పని చేస్తూ క్యాంపస్ లో విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశాడు. ఆయన సేవలను గుర్తించిన సంఘం 2015లో ఏఐఎస్ఎఫ్ స్టేట్ సహాయ కార్యదర్శిగా నియమించింది. తనకు అప్పజెప్పిన ఈ బాధ్యతను శంకర్ పూర్తిగా నిర్వర్తించాడు. ఈ నేపథ్యంలోనే ఆయన 2018లో ఏఐఎస్ఎఫ్ స్టేట్ కార్యదర్శిగా నియమితులయ్యాడు. 2022 వరకు ఈ పదవిలో కొనసాగిన శంకర్ పీహెచ్డీ పూర్తి చేయడం కోసం తన బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. కానీ ఆ రోజు నుంచి ఈ రోజు వరకు రాష్ట్రంలో ఏఐఎస్ఎఫ్ బలోపేతం కోసం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తూనే ఉన్నాడు. వామపక్ష రాజకీయాలు చేస్తూ ప్రజల కోసం పోరాడమే తన జీవిత లక్ష్యమని ఆర్ఎన్ శంకర్ చెబుతున్నాడు.

**పశువుల మధ్యే బాల్యమంతా గడిపి..**

పాలమూరు జిల్లా అమరచింత గ్రామానికి చెందిన లక్ష్మి, కృష్ణయ్యల ముద్దు బిడ్డే ఆర్ఎన్ శంకర్. అమ్మ ఓ బీడీ కార్మికురాలు కాగా నాన్న తాపీ మేస్త్రి. ఆ రోజుల్లో చదువు ప్రాముఖ్యత అంతగా తెలియని కుటుంబ నేపథ్యం శంకర్ ది. పైగా రెక్కాడితే గానీ డొక్కాడని పేద కుటుంబం. పసి పిల్లలను చదువుకు దూరం చేస్తూ జీతగాండ్లుగా మారుస్తున్న రోజులవి. దీంతో బడికి దూరమై శంకర్ పశువుల కాపరిగా మారాడు. పశువుల మధ్యే తన బాల్యాన్ని గడిపాడు. అయితే చదువుకోవాలన్న అతడి పట్టుదల కొన్నేండ్ల తర్వాత తనని మళ్లీ బడి బాట పట్టించింది. అక్షరాలతో కుస్తీ పడుతూ శంకర్ అమరచింతలో టెన్త్ పూర్తి చేశాడు. అనంతరం ఆత్మకూర్ గవర్నమెంట్ కాలేజీలో ఇంటర్ (సీఈసీ) చదివాడు. తర్వాత గద్వాల్ లోని ఎంఏఎల్డీ కళాశాలలో బీఏ పూర్తి చేశాడు. ఆ తర్వాత మహబూబ్ నగర్ లోని నాగార్జున కాలేజీలో బీఎడ్ కూడా చదివాడు.

# దీప్తి జీవాంజీకి పారాలింపిక్స్ లో కాంస్యం


**మొదటిపేజీ తరువాయి**



స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించింది. మహిళల టీ20 400 మీటర్ల పరుగులో దీప్తి ప్రస్థానమంతా సంచలనమే. గతేడాది పారా ఆసియా క్రీడల్లో రికార్డుతో బంగారు పతకం సాధించింది. ఈ ఏడాది ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో అద్భుతాన్ని సృష్టించి, 55.07 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తిచేసి ప్రపంచ రికార్డుతో స్వర్ణ పతకం సొంతం చేసుకుంది. ఆఖరి పోటీలోనూ అదరగొట్టిన దీప్తి కాంస్యం సొంతం చేసుకుంది. ఇదంతా ఒక్క రోజులోనే సాధ్యం కాలేదు. ఎనిమిదేళ్లుగా చేసిన కఠోర శ్రమ ఫలితం. తల్లిదండ్రులు యాదగిరి, ధనలక్ష్మిల తపనతో పాటు ఆర్డీఎఫ్ పాఠశాల పీఈటీ ప్రోత్సాహంతో నిరంతర శ్రమ చేయడం వల్ల దీప్తిని విజయం వరించింది. జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ సూచనలతో ఈ ఘనతకు మరింత తోడ్పాటునందించింది. అంతర్జాతీయ స్థాయి వసతులతో పాటు అత్యున్నత ప్రమాణాలతో శిక్షణ దీప్తి ఒలింపిక్స్ ప్రయాణాన్ని మరింత సులువు చేసింది. ప్రపంచ పారా అథ్లెటిక్స్‌లో రికార్డు నెలకొల్పి స్వర్ణంతో మెరిసిన దీప్తి పారాలింపిక్స్‌లో తనదైన ముద్ర వేసింది. వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని సాధారణ నిరుపేద రైతు కుటుంబంలో దీప్తి జన్మించింది. అంతర్జాతీయ స్థాయిలో రాణించి ఒలింపిక్స్ లో బ్రాంజ్ మెడల్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో పారా ఒలింపిక్స్లో ప్రతిభ కనబరిచి దేశానికి పేరు తెచ్చిన తమ కూతురిని ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా నిలదొక్కుకునేలా సహకరించాలని ఈ సందర్భంగా దీప్తి తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరారు. దీప్తి తల్లిదండ్రులు రోజువారి కూలీ పనులకు వెళుతూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. దీప్తి తల్లి వారి ఆర్థిక పరిస్థితి గురించి చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. దేశానికే పేరు తెచ్చిన దీప్తికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉండి ఉద్యోగం కల్పించాలని కోరారు. కొంత మంది దాతలు దీప్తిలో ఉన్న ప్రతిభను గుర్తించి ఆర్థిక సహకారం అందించారని తెలిపారు.

# రాష్ట్రంలో మరో ఐదురోజులు అతిభారీ వర్షాలు

**మొదటిపేజీ తరువాయి**



వరదలతో ఖమ్మం సహా పలుచోట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాజాగా వర్షాలపై వాతావరణశాఖ మరో కీలక అప్‌డేట్‌ను అందించింది. రాబోయే ఐదురోజుల పాటు పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. యానం, ఉత్తరాంధ్ర పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం సముద్రమట్టానికి సగటున 3.1 నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉందని.. ఎత్తుకువెళ్లే కొలది నైరుతి దిశలో వంగి ఉందని పేర్కొంది. గురువారం వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో రాగల ఐదురోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని.. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్,ఆ్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. గురువారం భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతిభారీ వర్షాలు.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడుతాయని చెప్పింది. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, మంచిర్యాల, సిద్దిపేట, కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లాలో కొహెడలో 22.3, సముద్రాల గ్రామంలో 21 సెంటీమీటర్ల భారీ వర్షాపాతం రికార్డయ్యిందని టీజీడీపీఎస్ వివరించింది.

# ప్రభుత్వం మారినా పోలీసుల తీరు మారలేదు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రభుత్వం మారినా పోలీసుల తీరు మారలేదని ఎమ్మెల్యే వేముల వీరేశం ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఉన్న పోకడలనే పోలీసులు ఇంకా కొనసాగిస్తున్నారన్నారు. నల్గొండ జిల్లాలో ఒకరిద్దరు పోలీసు అధికారులు ఇంకా గత ప్రభుత్వంలో ఉన్నట్టే ఉన్నారన్నారు. ''మమ్మల్ని గుర్తు పట్టనివారు మాకు ఎలాంటి రక్షణ కల్పిస్తారు. ప్రోటోకాల్ పాటించని అధికారులను పిలిచి విచారణ చేస్తానని స్పీకర్ చెప్పారు. దళిత ఎమ్మెల్యేలపై మాత్రమే కాదు ఏ ప్రజా ప్రతినిధికి కూడా ఇలా కావద్దు. పోలీసు అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని స్పీకర్‌కు ఫిర్యాదు చేశాను'' అని ఎమ్మెల్యే తెలిపారు.ఆగష్టు 30 వ తేదిన జరిగిన సమావేశంలో అధికారులు ప్రోటోకాల్ పాటించలేదన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 94, 19 ప్రకారం తనను అవమానించినందుకు డీసీపీ, ఏసీపీలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రోటోకాల్ నిబంధనల్ని తుంగలో తొక్కడం సరికాదన్నారు. ''నాపై మాత్రమే కాదు, ఏ ప్రజాప్రతినిధులపై ఇలా జరగకూడదు. గత ప్రభుత్వంలో అనేక హింసను, అవమానాలను ఎదుర్కొన్నాం. అధికారులు కొందరు శత్రువుల ముందు మమ్మల్ని బలహీనపరిస్తున్నారు. డీసీపీ, ఏసీపీ తప్పు చేసి కానిస్టేబుల్స్‌పై చర్యలు తీసుకుంటే ఎలా?'' అంటూ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రశ్నించారు. కాగా.. నాలుగు రోజుక్రితం ప్రభుత్వ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను పోలీసులు గుర్తుపట్టకపోవడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన నిమిత్తం మంత్రులు సహా ఉమ్మడి నల్గొండ జిల్లాకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఆగస్టు 30న భువనగిరికి వెళ్లారు. ఈ క్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి చేదు అనుభవం ఎదురైంది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగస్టు 30న భువనగిరిలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. వారంతా ప్రత్యేక హెలికాప్టర్‌లో భువనగిరికి చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్దకు చేరుకోగానే మంత్రులకు స్వాగతం పలికేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లాకుచెందిన ప్రజాప్రతినిధులు క్యూ కట్టారు.అయితే వారికి స్వాగతం పలికేందుకు హెలీప్యాడ్ వద్దకు వెళ్లిన వేముల వీరేశాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే.. పోలీసులకు కామన్ సెన్స్ ఉండదా అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను గుర్తుపట్టే స్థాయిలో పోలీసులు లేరా? అంటూ ఆగ్రహించారు. చివరకు తాను ఎమ్మెల్యేలను అని పోలీసులకు చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.. ఈ అవమానంతో వీరేశం అక్కడి నుంచి అలిగి వెళ్లిపోవాలనుకున్నారు. అక్కడే ఉన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి కలగజేసుకుని సముదాయించే ప్రయత్నించారు. నేతలు చెప్పినా వినకుండా అలకబూని అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# వరద బాధితులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల, ఎంపీల ఒక నెల జీతం విరాళం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఖమ్మం వరద బాధితులకు సాయం అందించేలా కేసీఆర్ ఆదేశాల మేరకు తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక నెల జీతాన్ని విరాళంగా ఇస్తున్నామని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీమంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన, బీఆర్ఎస్ ప్రతినిధులు ఒక నెల జీతం విరాళంగా ప్రకటించారు. ఖమ్మం వరదలపై కేసీఆర్ విచారం వ్యక్తం చేశారని, బాధితులకు సాయం అందించాలని ఆయన ఆదేశించారని తెలిపారు. నిత్యావసర సరుకులను గురువారం సిద్దిపేట నుంచి ఖమ్మం వరద బాధితుల ఇంటింటికి అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఖమ్మంలో వరదలు వచ్చాయని వివరించారు.

తాను ఖమ్మం వెళ్లి వరద బాధితులను పరామర్శించానని చెప్పారు. వారిని చూస్తే తన కళ్లలో కన్నీళ్లు వచ్చాయని తెలిపారు. వరద బాధితులకు సహాయం చేయడానికి అందరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేటలో అమర్నాథ్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులకు మట్టి వినాయకుని పంపిణీ చేశారు. చెరువులను కాపాడడం మన అందరి బాధ్యత అని, మట్టి వినాయకులను పూజిద్దామని చెప్పారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో చెరువులో చేపలు చనిపోతున్నవి, పర్యావరణం, చెరువులను కాపాడుకుందామని ఆయన వ్యాఖ్యానించారు.ఉపాధ్యాయులకు మీరిచ్చే కానుక ఇదేనా రాష్ట్రవ్యాప్తంగా సోషల్ వెల్ఫేర్ విద్యాలయాల్లో పని చేస్తున్న 6200 మంది పార్ట్‌టైం లెక్చరర్లు, టీచర్లను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా తొలగించడంపై మాజీమంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు మీరిచ్చే కానుక ఇదేనా అని సీఎం రేవంత్ను ఉద్దేశిస్తూ ప్రశ్నించారు. సోషల్ వెల్ఫేర్ విద్యాలయాల్లో పని చేస్తున్న 6200 మంది పార్ట్‌టైం టీచర్లు, లెక్చరర్లలను ఏకకాలంలో విధుల నుంచి తొలగించడం దుర్మార్గమైన చర్య.



# మానవత్వం చాటుకున్న యువకుడు

- పేదల కష్టం చూసి చెల్లించిపోతున్న మారుమూల ప్రాంత యువకుడు
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష అభ్యర్థి ఆవుల సురేష్ యాదవ్

**డోర్నకల్, విశాలభారతి:** రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు చాలామంది నిరాశలై పోతున్నారు. కట్టుకునే బట్ట కంచి మొదలుపెడితే వండుకునే సామాగ్రి సైతం తడిచి ఆకలికి అలవండించి పోతున్నారు. ఎవరైనా వచ్చి తినడానికి ఏదైనా ఇయ్యకపోతారా అన్నట్టుగా వరద బాధితులు ఎదురుచూస్తున్నారు. అలాంటి వారి కోసం నేను ఉన్నానని ముందుకు వస్తున్న దంతాలపల్లి మండలం ధనకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష అభ్యర్థి ఆవుల సురేష్,ఆకేరు వాగు వరద ప్రవాహానికి సర్వం కోల్పోయి నిరాశలై ఉన్న మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో 100 మంది కుటుంబాలకు అరటి పండ్లు,వాటర్ బాటిల్లు,చిన్నపిల్లలకు బిస్కెట్లు, స్నాక్స్ వంటివి సురేష్ తన సొంత డబ్బులతో వారికి అందించాడు. ఇలాంటి దృక్పథం కలిగి ఉన్న సురేష్ నిత్యం జనాల కోసం పనిచేస్తూ పేదవాళ్లకు సహాయం చేస్తూ ముందుకు నడుస్తున్నాడు.

# హైడ్రా పేరుతో రూ.20 లక్షలు చీటింగ్

- నిందితుడు ఫిజియోథెరపీ డాక్టర్ బండ్ల విప్లవ్ సిన్హా
- డికాయ్ ఆపరేషన్ లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**పటాన్ చెరు(సంగారెడ్డి),విశాలభారతి:**

హైడ్రా పేరుతో రూ.20 లక్షలు చీటింగ్ చేసిన ఫిజియోథెరపీ డాక్టర్ బండ్ల విప్లవ్ సిన్హాను డికాయ్ ఆపరేషన్ లో నిందితున్ని రెడ్ హాండెడ్ గా పట్టుకున్నట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. బుధవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ.. బండ్ల విప్లవ్ సిన్హా అమీన్ పూర్ గ్రామంలో నివాసం ఉంటూ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ గా పని చేస్తున్నాడని, ఇతని సొంత గ్రామం ఖమ్మం అని అన్నారు. గత ఏడు సంవత్సరాలుగా అమీన్ పూర్ లో అద్దె ఇంట్లో నివాసం ఉండేవాడని, అమీన్ పూర్ చుట్టుపక్కల ఉండే వ్యక్తుల మాదిరిగా ఖరీదైన ఇళ్లలో ఉంటూ విలాసవంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకుని, అమీన్ పూర్ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించగా.. ఇక్కడ ఎక్కువగా నాన్ లోకల్ వారు ఉండి ప్రభుత్వ స్థలాల్లో, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లలో అక్రమ ఇండ్ల నిర్మాణాలను చేపట్టడం గమనించి, వారిని ఎలాగైనా బెదిరిస్తే వారి వద్ద నుండి అధికంగా డబ్బులు వసూలు చేయవచ్చని నిర్ణయించుకొని అతని ఇంటికి సోషల్ వర్కర్ ఆక్టివిస్ట్ అని ఫ్లెక్సీ బోర్డు పెట్టుకున్నాడని తెలిపారు. అప్పటి నుండి చుట్టుపక్కల ప్రాంతాల్లో, చెరువులు, కుంటలకు ఆనుకొని మరియు ప్రభుత్వ స్థలంలో ఎవరైనా ఇల్లు కడితే అట్టి ఇంటి యజమానులు, బిల్డర్ల వద్దకు వెళ్లి వారిని బెదిరించి, వారి గురించి పేపర్ లో రాయిస్తానని కలెక్టర్, రెవెన్యూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని బెదిరించి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించాడని తెలిపారు. గత కొంతకాలంగా నిందితుడు బండ్ల విప్లవ్ సిన్హా నివాసం ఉండే సాయి విల్లాస్, ఫ్యూజన్ స్కూల్ వెనకాల అమీన్ పూర్ చెరువు నుండి వచ్చే నాలాకు అనుకొని ఎంసిఓఆర్ ప్రాజెక్టు ఎల్ఎల్పీ పేరుతో ఒక పెద్ద నిర్మాణ సంస్థ విల్లా నిర్మాణాలు చేయుచున్నది. అట్టి ప్రాజెక్టుకు వెళ్లేదారి అమీన్ పూర్ చెరువు మధ్యలో నుండి ఉంది. నిందితుడు అట్టి వ్యక్తుల వద్దకు వెళ్లి మీరు వేసిన రోడ్డు నాలా ప్రవాహానికి అడ్డు వస్తుంది, ఈ ప్రాజెక్టు అక్రమంగా నిర్మిస్తున్నారని చెప్పి వారిని ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించాడని చెప్పారు. గత నెల 14 నాడు హైడ్రా కమిషనర్ రంగనాథ్ అమీన్ పూర్ కు వచ్చి వెళ్ళిన తరువాత ఆ రోజు రాత్రి నిందితుడు ఎంసిఓఆర్ ప్రాజెక్టు ఎల్ఎల్పీ రాజేందర్ కు వాట్స్ ఆప్ కాల్ చేసి వారి ప్రాజెక్టు పక్కన గల ఇరిగేషన్ నాలా గురించి కలిసి మాట్లాడాలని అన్నాడు. దానికి అతను సరే అన్నాడు. 18న మధ్యాహ్నం పిస్తా హౌస్, అశోక్ నగర్ దగ్గర కలుద్దాం అని వాట్స్ ఆప్ ద్వారా మెసేజ్ చేశాడు. అతను దానికి అంగీకరించి ఆ రోజు కలవడం జరిగింది. అక్కడ నిందితుడు హైడ్రా చైర్మన్ రంగనాథ్ తో దిగిన ఫోటోస్ చూపించి, రంగనాథ్ సారుకి చాలా దగ్గర అని, అమీన్ పూర్ గురించి ఏదైనా నన్నే అడుగుతాడని చెప్పి, ప్రాజెక్టు జోలికి రావోద్దు అంటే నాకు 20 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసి, చివరగా 16 లక్షలు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసినట్లు చెప్పారు. దానికి గాను నేను వారికి అన్నీ రకాలుగా సహాయంగా ఉంటానని, లేకపోతే రోజు న్యూస్ పేపర్లలో తప్పుగా రాయిస్తానని బెదిరించాడు. ఆ తరువాత కూడా రెండు మూడు సార్లు వాట్స్ ఆప్ ద్వారా మెసేజ్ లు చేశాడు. ఆ తరువాత మళ్ళీ 25 తేదీన గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీ నందు ఏఫ్రికన్ కాఫీ హౌస్ లో కలుద్దాం అనగా ఆ రోజు అక్కడ అతను, పార్టనర్ తో వచ్చి కలిశాడు. ఆ రోజు అడిగిన డబ్బులు ఇవ్వకుంటే రోజు పేపర్ లో ప్రాజెక్టు గురించి అసత్య ప్రచారం చేయిస్తానని, అదే విధంగా హైడ్రాకు ఫిర్యాదు చేస్తానని, డబ్బులు ఇస్తే పేపర్ లో రాకుండా, హైడ్రా ఏమి చేయకుండా చూసుకుంటనని బెదిరించాడు. ఈ నెల 3న రాజేంద్రనాథ్, మంజునాథ్ రెడ్డి, మరొక ఇద్దరు కలిసి నిందితుడు బండ్ల విప్లవ్ సిన్హా ఇంటికి వచ్చి అతను అడిగిన డబ్బులలో రాజేంద్రనాథ్ 2 లక్షల రూపాయలను అడ్వాన్స్ గా ఇవ్వగా, డికాయ్ ఆపరేషన్ లో ఉన్న టాస్క్ ఫోర్స్, అమీన్ పూర్ పోలీసులు అట్టి డబ్బుతో సహా నిందితున్ని పట్టుకోని, కేసు నమోదు చేసి, నిందితున్ని రిమాండ్ కు పంపించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా హైడ్రా పేరుతో, బెదిరింపులకు పాల్పడితే అట్టి వ్యక్తుల గురించి సమాచారాన్ని నేరుగా నా నెంబర్ 8712656777 కు ఫోన్ ద్వారా గాని, వాట్సఆప్ ద్వారా గాని సమాచారం అందించాలని, అట్టి వ్యక్తులపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావ్, అమీన్ పూర్ సీఐ సదా నాగరాజు, సీసీఎస్ సీఐ మల్లేశం, ఎస్.బి సీఐ విజయ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# ఆర్థిక సంబంధ విధులు నుండి మినహాయింపు ఇవ్వాలి

**కరకగూడెం, విశాలభారతి:** మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధికారి దేవర కుమార్ కు పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఆర్థిక సంభంద విధులు నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయతీ కార్యదర్శుల ము అందరమూ గ్రామ పంచాయతీలో జరుగు రోజువారీ పారిశుధ్య పనులు, మౌలిక సదుపాయాల కల్పన, ట్రాక్టర్ నిర్వహణ ఇతర ఆర్థిక సంబధిత పనులకు ఇప్పటి వరకు చాలా వరకు మా స్వంత డబ్బులు ఖర్చు చేసినాము. మా ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మమ్మల్ని ఆర్థిక సంబంధ విధుల నుండి మినహాయించగలరని అన్నారు. గ్రామ పంచాయతీ లలో ఉన్నతాధికారులు ఆదేశించే అన్ని పనులను చెపించుటకు సిద్ధంగా ఉన్నాము. ఆర్థిక భారం ,ఇప్పటివరకు చేసిన ఖర్చులు రాక, అప్పులు పుట్టక,జీతం కుటుంబ అవసరాలకు సరిపోక చాలా ఇబ్బంది పడుతున్నాము. కార్యక్రమంలో 16 గ్రామ పంచాయతీల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి



**తుంగతుర్తి, విశాలాభారతి:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్ట పరిహారాన్ని అందించి రైతులకు భరోసా కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు పత్రిక ప్రకటన ద్వారా తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతు పండించిన పంట పొలాలు నీట మునిగి పోవడం చేత ఆవేదనకు గురవుతున్నారు. మిరప చేనులు వారి ఇతర పంటలు పూర్తిగా దెబ్బ తిన్న కారణంగా రైతులు చాలా నిరుత్సాహంతో ఉన్నారని వెంటనే అధికారులు స్పందించి సర్వే చేయించి పంట నష్టపరిహారాన్ని ఇవ్వాలని అన్నారు. చాలా ప్రాంతాల్లో పేద ప్రజలు నిర్మించుకున్న ఇండ్లు కూలిపోవడం చేత నిరాశ్రయులు అయినారని వెంటనే పూర్తిగా ఇల్లు కూలిన వారికి ప్రభుత్వం ఇల్లు కట్టించాలని తాత్కాలిక నష్టపరిహారాన్ని కల్పించాలని అన్నారు గ్రామాలలో ఇప్పటికే నీటిమయం అయిపోయిన కారణంగా అంటువ్యాధులు ప్రబలించే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు తగు చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలపై దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యం దృష్టిలో పెట్టుకొని కేంద్ర బృందాన్ని రాష్ట్రానికి పంపించి నష్టపోయిన ప్రజలకు నష్టపరిహారాన్ని అందించాలని కోరారు.



# సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన

**నడిగూడెం విశాలభారతి:** డ్రగ్స్ సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఏఎస్ఐ మల్సూర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని గురుకుల కళాశాల యందు విద్యార్థులకు డ్రగ్స్ సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు,OTP వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దన్నారు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపల్ చింతల వాణి,వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు మూర్తి గారు, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ వీరబాబు, ప్రతాప్ రెడ్డి, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ,చారి, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# గణేష్ మండపాల ఏర్పాటుకు పర్మిషన్ తప్పనిసరి

- డీజె లకు అనుమతి లేదు
- ఎస్ ఐ రాజ్ కుమార్

**పినపాక, విశాలభారతి:** మండల పరిధిలోని అన్నీ గ్రామాల్లో గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్ లైన్ లో పర్మిషన్ తీసుకోవాలని, ఈ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ సూచించారు. ఆయన ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదే విధంగా విద్యుత్ శాఖ అనుమతితో మండపాల నిర్వాహకుల ఫోన్ నెంబర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు చేసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానం అమలులోకి తెచ్చిందన్నారు. అనుమతులు పొందిన తరువాత మాత్రమే విగ్రహాలు ఏర్పాటుచేయాలని తెలిపారు.



# గ్రామాల్లో విషజ్వరాల పై అవగాహన కార్యక్రమం

**వైద్యాధికారి దుర్గాభవాని**

**పినపాక, విశాలభారతి:** మండలంలోని గోపాలరావుపేట, సెంటర్ బయ్యారం, తోగూడెం, ఎల్చిరెడ్డిపల్లి గ్రామలల్లో బుధవారం నాడు వైద్యాధికారురాలు దుర్గాభవాని ఆధ్వర్యంలో వైద్య శిభిరాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి డెంగీ, వైరల్ జ్వరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా డెంగీ వస్తే తలనొప్పి, కీళ్లు, కండరాలు నొప్పి, వాంతులు, చర్మం దద్దుర్లు కనిపిస్తాయని, ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. పినపాక మండలంలో అన్నీ గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వ వైద్యశాలలో అన్నీ రకాల రక్త పరీక్ష లు అందుబాటులో ఉన్నాయని ఆమె అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఎం.ఎల్.హెచ్.పి పవన్, సుష్మా, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



# చోరికి గురైన ఫోన్ అప్పగింత

**ఎస్సై రాజ్ కుమార్**

**పినపాక, విశాలభారతి:** మండలం ఏడూళ్ళ బయ్యారం, చోరీ కి గురైన స్మార్ ఫోన్లనుఎస్సై రాజ్ కుమార్ బాధితులకు బుధవారం అప్పగించారు. పోలీసులు మొబైల్ ఫోన్ లను ట్రైసింగ్ ద్వారా చోరీక్ గురైన ఫోన్ లను పట్టుకున్నారు. ఈ విషయంపై బాధితులు పినపాక మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కొత్తగా వచ్చిన సీఈఐఆర్ అప్లికేషన్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ ద్వారా ట్రేసింగ్ చేసి పట్టుకున్నారు. బాధితులు పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ, మరో వ్యక్తికి ఎస్ఐ రాజ్ కుమార్ మొబైల్ ఫోన్ లను అందజేశారు. కేంద్ర టెలికాం మంత్రుత్వ శాఖ ప్రవేశపెట్టిన కొల్లా సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోయిన సెల్ ఫోన్ లను ట్రైసింగ్ చేసి గుర్తించవచ్చని తెలిపారు. సిఈఐఆర్ లో రిజిస్ట్రేషన్ చేస్తే పోయిన సెల్ ఫోన్ లు తప్పకుండా దొరుకుతాయని ఎస్ఐ రాజకుమార్ తెలియజేశారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ




**మరిపెడ, విశాలభారతి:** డోర్నకల్ నియోజవర్గ మరిపేట మండల ఉల్లేపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఆకేరు నది ఉగ్ర రూపం దాల్చడంతో ఆ గ్రామం అంతా జలమాయం కావడమే కాకుండా ప్రతి ఇంట్లో నీరు చేరడంతో వాళ్లకు కావాల్సిన వస్తువులన్నీ తడిసి ముద్ద అవడం వల్ల. అవి దేనికి పనికి రాకుండా పోయాయి కనీసానికి వాళ్ళ నిత్యవసర సరుకులు అయినా మిగిల్చిన పాపాన పోలేదు అది గమనించిన అంగన్వాడి సిఐటియు ఆధ్వర్యంలో, ఈరోజు ఉల్లెపల్లి గ్రామంలో ఉన్న వరద బాధితులకు ప్రతి ఇంటింటికి వెళ్లి నిత్యవసర సరుకులను సిఐటియు నాయకులు పంపిణీ చేశారు. అక్కడి వరద బాధితులు అంగన్వాడి సిఐటియు ను సంఘాన్ని సంఘ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, మండల అధ్యక్షురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి కలమ్మ,బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, కామెళ్ళ వెంకన్న,ఎల్లయ్య, అనంత చారి, ప్రాజెక్టు నాయకురాలు ఉమా ,విజయలక్ష్మి, పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి రెజ్లర్లు

- రాహుల్ సమక్షంలో వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా కాంగ్రెస్‌లో చేరిక
- హర్యానా ఎన్నికల్లో పోటీకి రాహుల్ ఆఫర్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



రెజ్లర్లు వినేష్ ఫోగట్ , బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కలిశారు. హర్యానా ఎన్నికల సమయంలో వినేష్, పునియా కాంగ్రెస్‌లో చేరడం కీలక పరిణామం అని రాహుల్ గాంధీ అన్నారు . అక్టోబర్‌లో హర్యానా అసెంబ్లీ ఎన్నికల జరగనున్న క్రమంలో కాంగ్రెస్ బుధవారం కాంగ్రెస్ ఎన్నికల సంఘం సమావేశమయ్యింది. ఈ సమావేవంలో వినేష్ ఫోగట్‌ను కాంగ్రెస్ తరపున హర్యానాలోని మూడు అసెంబ్లీ స్థానాల్లో దేనికైనా పోటీ చేయడానికి కాంగ్రెస్ ఆఫర్ చేరసింది. చర్కీ దాద్రి, బద్రా, జులనా నియోజ కవర్గాల నుంచి దేనికైనా పోటీ చేసేందుకు వినేష్ ఫోగట్ కు ఆఫర్ ఇచ్చారు. చర్కీ దాద్రీ వినేష్ ఫోగట్ సొంత జిల్లా.., ఆమె సొంత గ్రామం బలాలీ.. బద్దాడా అసెంబ్లీ నియోజకవర్గంలో ఉంది. ఇక ఆమె అత్తమామల ఇల్లు జులనాలో ఉంది.. దీంతో కాంగ్రెస్ ఈ మూడు నియోజకవర్గాలనుంచి వినేష్ ఫోగట్ కు పోటీ చేయాలని కోరారు. మరోవైపు బజరంగ్ పునియా కూడా కాంగ్రెస్ ఆఫర్ ఇచ్చింది. బహదూర్ ఘర్ లేదా భివానీ నుంచి రాబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని కాంగ్రెస్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది.ఈ రెండు స్థానాలు జాట్ ల ప్రాబల్యం ప్రాంతాలు. అయితే బద్లీ , రఇజ్జర్ లోని సోనిపట్ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తానని బజరంగ్ పునియా చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ రెండు స్థానాల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు బలంగా ఉన్నారు. బద్లీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కులదీప్ వత్స్.. హర్యానా కాంగ్రెస్ ప్రముఖులలో ఒకరు.. దీంతో ఆయన టికెట్ రద్దు చేయడం కాంగ్రెస్ కు ఇష్టం లేదు. సోనిపల్ లోని ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేంద్ర పర్వాన్ ఓ కేసులో జైలులో ఉన్నారు. ఆ స్థానం నుంచి అతని కుటుంబ సభ్యులలో ఒకరికి టికెట్ ఇవ్వాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటివరకు బజరంగ్ పునియా ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదని తెలుస్తోంది.

# రైతులకు ఉచితంగా సోలార్ పంప్ సెట్స్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



త్వరలో తెలంగాణ ఒక బిజినెస్ హబ్ గా మారబోతోందని, భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా విద్యుత్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఐటీ, ఇండస్ట్రియల్ శాఖలతో సమన్వయం చేసుకుని యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకోవాలన్నారు. సోలార్ విద్యుత్ వినియోగం తెలంగాణలో పెరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వంటగ్యాస్ బదులుగా సోలార్ సిలిండర్ విధానాన్ని రాష్ట్రంలో అమలులోకి తేవాలన్నారు. జూబ్లీహిల్స్ నివాసంలో విద్యుత్ శాఖపై రేవంత్ రెడ్డి బుధవారం నాడు సమీక్ష నిర్వహించారు.

**మిగులు విద్యుత్ పై రైతులకు ఆదాయం రావాలి**

సమీక్షలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. పలు శాఖల్లో వినియోగంలో లేని భూముల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధికారులు చర్యలు తీసుకోవాలి. అన్నదాతలకు పంటల కోసం సోలార్ పంప్ సెట్ లను ఉచితంగా అందించాలి. తద్వారా వారిని సోలార్ విద్యుత్ వైపు ప్రోత్సహించాలి. కొండారెడ్డి పల్లెను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవాలి. సోలాట్ పంప్ సెట్ ల ద్వారా వచ్చే మిగులు విద్యుత్ పై రైతుకు ఆదాయం వచ్చేలా ప్లాన్ చేయండి. వంట గ్యాస్ బదులుగా సోలార్ సిలిండర్ విధానాన్ని ప్రోత్సహించడంపై అధికారులు ఫోకస్ చేయాలి. మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చి, వారిని సోలార్ సిలిండర్ బిజినెస్ వైపు మనం ప్రోత్సహించాలి.

**ఒక్క నిమిషం కూడా కరెంట్ సరఫరా ఆగొద్దు**

అటవీ భూముల్లోనూ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధికారులు ఏర్పాట్లు చేయాలి. ప్రతీ ఏడాదికి 40వేల మెగా వాట్స్ విద్యుత్ అందుబాటులో ఉండేందుకు చర్యలు చేపట్టాలి. ఓ ప్లాన్ ప్రకారం నడుచుకుని విద్యుత్ పై దుబారాను తగ్గించాలి. ఓవర్ లోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఆలోచించాలి. ఒక్క నిమిషం కూడా తెలంగాణలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండొద్దు. వినియోగదారులకు 24గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్న నమ్మకం కలిగించాలి. వినియోగదారులకు మాత్రం విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని' సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.



# ధర్పల్లిలో ఆయుర్వేద వృద్ధాప్య వైద్య శిబిరం

**ధర్పల్లి విశాల భారతి:** తెలంగాణా ప్రభుత్వము ఆయుష్ విభాగం ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ధర్పల్లి ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిభిరంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ జిల్లా ఆయుష్ విభాగం ఇన్చార్జి డాక్టర్.నారాయణ రావు విచ్చేసి ధన్వంతరి విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ డాక్టర్ మాట్లాడుతూ.. ఈ శిబిరంలో దీర్ఘ కాలిక వ్యాదులు, కీళ్ల నొప్పులు, చర్మ రోగాలు, అర్శ మొలలు, జ్వరాలు, సీజనల్ వ్యాదులు,మలబద్దకం వంటి మొదలైన వ్యాధులకు 112 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా ఔషధములు పంపిణీ చేశామని తెలిపారు. ఈ వృద్ధాప్య వైద్య శిభిరం లను ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరానికి అతిథిగా రిటైర్డు ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ మాధవి స్వచ్ఛందంగా పాల్గొని రోగులకు పరీక్షించి తగిన సూచనలు ,సలహాలు అందించారు. రిటైర్డు అయినా కూడ ఆయుష్ కు సేవలు అందించటం అభినందనీయం ఆయన తెలిపారు. ఈ శిబిరంలో ఆయుష్ విభాగం ఫార్మసిస్ట్ లు న్యవనంది పురుషోతం, దోర్నాల.మురళి, జయరాజు, ఆరోగ్య కార్యకర్తలు,ఆశ కార్య కర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జ గణపయ్యలు సిద్ధం

- **అమ్మకానికి రెడీగా వినాయక విగ్రహాలు**

**ఆమనగల్లు, విశాలభారతి:** రానున్న వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకునేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. గణనాథుడి విగ్రహాలు ఇప్పటికే సిద్ధం కాగా.. అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అలాగే, మండపాల ఏర్పాటు పనులు కూడా మొదలుపెట్టారు. అయితే, ముడిసరుకుల ధరలు పెరిగిన నేపథ్యాన ఈసారి విగ్రహాల ధరలు కూడా పెరిగినట్లు తెలుస్తోంది. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల పట్టణలల్లో రహదారులు, షెడ్డులలో, మండపాల్లో వెంట గణపతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. పట్టణంలో రహదారి వెంట చూసిన గణపతి విగ్రహాలు దర్శన మిస్తున్నాయి. సుధా హాస్పిటల్ ప్రక్కన, ఆలేటి ఫంక్షన్ హాల్ ప్రక్కన, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ముందు తదితర ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉంచారు. రహదార్ల వెంట ఏర్పాటు చేసిన విగ్రహాలకు ఆకర్షణీయంగా రంగులు కూడా దిద్దుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో తయారు చేసిన విగ్రహాలను సైజును బట్టి, డిమాండ్ ను బట్టి ధరను నిర్ణయించి విక్రయిస్తున్నారు. విగ్రహం సైజును బట్టి రూ.5 వేల నుంచి రూ.30 వేల వరకు కూడా విక్రయిస్తున్నారు. అంతకన్నా తక్కువ ధరలకు కూడా విగ్రహాలు అందుబాటులో ఉన్నాయని విక్రయదారులు చెబుతున్నారు.పలు ప్రాంతాల వారు ఇప్పటికే వంద విగ్రహాలకు ఆర్డర్లు



ఇచ్చారు. వివిధ ఆకృతుల్లో ప్రతిమలు రూపుదిద్దుకుంటున్నాయి. భక్తులు ఎక్కడా తగ్గకుండా మండపాల ఏర్పాటు, గణేష్ నవరాత్రోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.



# ఫుట్ బాల్ టోర్నమెంట్లో జాతీయ స్థాయిలో సత్తాచాటాలి

- **బిజెపి రాష్ట్ర నేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**

**కల్వకుర్తి, విశాల భారతి** ఈనెల 9న మధ్యప్రదేశ్లో జరగబోయే జాతీయ స్థాయి ఫుట్ బాల్ బాలికల సబ్ జూనియర్స్ టోర్నమెంట్ లో తెలంగాణ జట్టు సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర నేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి సూచించారు. గత 15 రోజులుగా కల్వకుర్తి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ఫుట్ బాల్ జట్టు ప్రాక్టీసు క్యాంప్ నిర్వహించారు. క్యాంప్ ముగింపు కార్యక్రమానికి ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ అన్ని జిల్లాల నుండి మెరుగైన క్రీడాకారులను ఎంపిక చేసి వారికి కోచ్ లు నాగరాజు, వెంకటరాములు ఆధ్వర్యంలో ముమ్మరంగా శిక్షణ ఇచ్చారు. క్రీడాకారులకు అనే విధాలుగా సహాయ సహకారాలు అందించిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి విజయ భాస్కర్, ఉపాధ్యక్షుడు చందు ముదిరాజ్, సభ్యులు సదానందం గౌడ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

- **డి.ఎస్.పి వెంకటేశ్వర్లు**

**కల్వకుర్తి విశాల భారతి** పండుగలు శాంతియుత వాతావరణంలో.. కులమతాలకతీతంగా అందరూ కలిసి ఐక్యమత్యంగా జరుపుకోవాలని కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు సూచించారు. కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో బుధవారం గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేష్మండపాల నిర్వాహకులు ప్రజలకు అసౌకర్యం కలగకుండా.. రోడ్లపై గణేష్ మండపాలను ఏర్పాటు చేయవద్దని సూచించారు. గణేష్ నిమజ్జనం రోజు పోలీస్ వారికి సహకరించాలని, మండప నిర్వహకులు రాత్రి సమయాల్లో మండపం వద్ద ఉండేలాగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా తమ మండపాలను పోర్టల్ సహాయంతో ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కల్వకుర్తి సీఐలు నాగార్జున, విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై లు మాధవ రెడ్డి, వీరబాబు, మహేందర్, వెంకట్ రెడ్డి, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ, మున్సిపాలిటీ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.




# నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు

**ఆమనగల్లు విశాలభారతి ::**నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగు సాధ్యమవుతుందని ఎన్పీసీబీ జాయింట్ డైరెక్టర్ బి మోతిలాల్ నాయక్ అన్నారు. బుధవారం 39 వ జాతీయ నేత దాన పక్షోత్సవాలను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, జాతీయ అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, నేత్రదాన పక్షోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ నేత్రదానం చేయడం ద్వారా వారి నేత్రాలతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని,నేత్రదానం ప్రతి ఒక్కరూ ఒక సామాజికబాధ్యతగా, కుటుంబ సాంప్రదాయంగా గుర్తించి, నేత్రదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. మరణాంతరం ఒక్కరు చేసే నేత్రదానం ఇద్దరి అంధులకు చూపు నిస్తుందని నేత్ర దానంపై ప్రజలలో అపోహలను తొలగించి, నేత్రదానం చేయుటకు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల అధ్యక్షులు లయన్ పి లక్ష్మారెడ్డి, లయన్ ఎం చంద్రశేఖర్ బాలకృష్ణ రమేష్ కొండల్ రెడ్డి సుధీర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరిక్షిత్ నరేంద్ర ఆర్ బి ఎస్ కే టీం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు,ప్రభుత్వ బాలికలు ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఆ నలుగురు ఎక్కడ...??

- **ప్రజల ఇబ్బందులు వారికి కనిపించవా**
- **మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ ధ్వజం**

**వనపర్తి, విశాల భారతి::** భారీ వర్షం కురిసే పర్యావరణానికి, ప్రజలకు విఘాతం కలిగిన లోపాలు వెతుకుతున్నారు కానీ సానుభూతి చూపించని వైఖరి బిఆర్ఎస్ నాయకులని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ప్రశ్నించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులకు కడిగిన ముత్యం లాంటి కవితమ్మ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ ఎక్కడని ఆరోపించారు. చాలా కారణంగా హైదరాబాదును డల్లాస్, సింగపూర్ నగరంలోగా తీర్చి దిద్దుతానని హైదరాబాద్ మహా నగరాన్న జలమయం చేసి ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేకుండా దశాబ్ద కాలంగా నీ పాలన ఎంత దౌర్భాగ్యంగా ఉందన్నది అర్థమవుతుందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి లేదని మానవీయత లేకుండా మంత్రులు నిర్వహించిన సమీక్షలో లోపాలు వెతకడం సిగ్గు చేటు అన్నారు. వరంగల్ మహానగరంలో విపత్తు పరిస్థితిలో వర్షాల కారణంగా తీవ్ర స్థాయిలో ఉన్న ఏ ఒక్కరూ ప్రజలను బాగోగులు తెలుసుకోకుండా ఇంట్లో ఉండే ప్రభుత్వం కూలిపోతుంది అన్న విమర్శలే తప్ప విపత్తు సమయంలో ఏం మేరకు సహాయనిధి అందించారని ఉన్నారు. విపత్తులో చెప్పి రావని వచ్చిన సమయంలో పార్టీలకు అతీతంగా అంకితభావంతో సేవ చేయాలి గాని విమర్శకులు కాదని హితువు పలికారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించి సహాయక బృందాలను ఏర్పాటు చేసి కలెక్టర్ కార్యాలయంలో సహాయక చర్యల పట్ల కంట్రోల్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం మేము కాదన్నారు. చెరువుల్లో నీళ్లు వస్తే పూజలు చేయడం మీ బాధ్యత అయితే ఎలాంటి ఆస్తి , ప్రాణనష్టం జరగకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయడంలో మా బాధ్యత చాలా కీలకమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు బాపన్ పల్లి వెంకటేష్, జంపన్న యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎల్ఐసి కృష్ణ, మీడియా సెల్ కన్వీనర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడండి

- **కౌన్సిలర్ భావండ్ల మంజుల**

**కల్వకుర్తి, విశాల భారతి** మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని 14వ వార్డు కౌన్సిలర్ భావాల మంజుల మధు కోరారు. వినాయక చవితిని పురస్కరించుకొని బుధవారం వారు మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. కాలనీవాసులు కుల, మత, వర్గ భేదాలు లేకుండా బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రానికి ఊపిరి పోసినటువంటి నవరాత్రుల్లో పూజలు జరిపే తొలి పండుగ వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో అందరూ కలిసి జరుపుకోవాలని అన్నారు. అదేవిధంగా పర్యావరణాన్ని కాలుష్యం కలిగించే రసాయనాలతో కూడిన విగ్రహాలను ప్రతిష్టించడం వల్ల పర్యావరణానికి హాని కలిగే ప్రమాదం ఉందన్నారు. కాలనీలో ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి కాలనీవాసుల సంతోషమే తన సంతోషంగా భావిస్తూ వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వీరారెడ్డి, విష్ణువర్ధనాచారి, ఆంజనేయులు, మల్లేష్ యాదవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డున పడ్డ పార్ట్ టైమ్ ఉపాధ్యాయులు

- **పిల్లల జీవితాలు అంధకారంలో**
- **సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యార్థుల పట్ల ప్రభుత్వం కుల వివక్ష వైఖరి**


**వనపర్తి, విశాల భారతి::** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను, సీఈఓ లను, సబ్జెక్టు అసోసియేట్స్ లను అకస్మాత్తుగా మంగళవారం తొలగించడం పట్ల పార్ట్ టైం అధ్యాపకులు రోడ్డున పడ్డ పరిస్థితి నెలకొంది. బుధవారం వీపనగండ్ల, పెద్దమందడి, గోపాల్పేట్, వనపర్తి సాంఘిక సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు అంబేద్కర్ చౌరస్తాలో ఆవేదనతో నిరసన వ్యక్తం చేశారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి న్యాయమైన డిమాండ్లను సాంఘిక సంక్షేమ శాఖ సంస్థ తొలగించిన వైఖరిని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీ గురుకులాలు, మైనార్టీ గురుకులాలు, ట్రైబల్ వెల్ఫేర్ సంస్థలకు లేని నిబంధన సాంఘిక సంక్షేమ గురుకుల రావడం తెలంగాణ ప్రభుత్వం కుల వివక్షత చూపుతుందని అనడానికి ఇదో నిర్దర్శనం అన్నారు. 2015 నుంచి రెగ్యులర్ ఉపాధ్యాయులతో దీటుగా సమానంగా పని చేస్తూ పిల్లలకు ఎప్పటికి అప్పుడు సబ్జెక్ట్ అసోసియేట్స్ చేస్తూ వచ్చామన్నారు. సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాల్సిన ప్రభుత్వమే అంధకారంలోకి నెట్టుతుందని ఆవేదనతో మాట్లాడారు. శాలిచాలని వేతనాలతో పిల్లల భవిష్యత్తులో మా వంతు బాధ్యతగా నిర్వర్తించాలని వేతనాలు తక్కువ అయినా సరే అని విద్యను బోధిస్తున్నప్పటికీ అకారణంగా సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి తొలగించడం తిరుపట్ల అసహనం వ్యక్తం చేశారు. బేషరతుగా పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను వెంటనే తీసుకుని వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. మిగతా సంస్థల్లో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు 35 వేల జీతం ఇస్తూ పనిచేయించుకుంటున్నారన్నారు. తక్కువ వేతనం ఇచ్చిన సదురుకొని పనిచేస్తున్న మాపై వివక్ష చూపడం సరికాదని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యాదగిరి, ఉషా జ్యోతి, నిరుప, అనిత, రంగస్వామి, శ్రీలత, మంజు, రమాదేవి, కే.శ్రీలత ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిండు నిర్లక్ష్యం - ఎవరికి శాపం

- **భారీ వర్షా లకు ధ్వంసమైన వంతెన**
- **ఊరు దాటి పోయేది ఎట్లా**

**వేల్పూర్, విశాల భారతి** వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామానికి అంక్సాపూర్ పోచంపల్లి గ్రామాలకు అనుసంధానం చేసే ముత్యాలమ్మ వాగు వద్ద ఏర్పాటు చేసిన వంతెన గత ఏడాది భారీ వర్షాలకు ధ్వంసం కావడంతో గ్రామస్తులు సొంత నిధులతో తాత్కాలికంగా మరమ్మత్తులు చేసుకున్నారు. గతంలో ఈ విషయంపై నాయకులకు అధికారులకు గ్రామస్తులు మొరపెట్టుకున్న కనీసం కన్నెత్తి చూడలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పోచంపల్లి గ్రామస్తులు అంక్సాపూర్ గ్రామానికి వెళ్లి అక్కడ నుండి జాతీయ రహదారి దగ్గరగా ఉండటం వల్ల ఎక్కువగా రాకపోకలు అంక్సాపూర్ నుంచి ఉంటాయి. అదే విధంగా విద్యార్థులు ఆరో తరగతి నుంచి పదవ తరగతి చదివే విద్యార్థులు కూడా ఈ రోడ్డు వెంబడి వెళ్లాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దిక్కు చేత దిక్కు తోచని స్థితిలో గ్రామస్తులు పడగల్ నుండి చిట్టాపూర్ రోడ్డు ద్వారా ఆర్మూర్ అంక్సాపూర్ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులకు పాఠశాలలకు సెలవులు కావడంతో రెండు రోజులు మాత్రమే ప్రయాణాలు రద్దయినప్పటికిని నీటి ప్రవాహం తగ్గిన తర్వాత ధ్వంసమైన రోడ్డును ఎవరు బాగు చేస్తారనేది అర్థం కాని ప్రశ్నకాని మిగిలిపోయింది. వర్షం ద్వారా ధ్వంసమైన వంతెనను చూడడానికి వచ్చిన నాయకులు అధికారులు రోడ్డు దాటకుండా ప్రయత్నాలు చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదు. పోచంపల్లి గ్రామానికి అంక్సాపూర్ ద్వారా ధర్మోరా దొనకల్ అనుసంధానం చేయబడిన రహదారులు కూడా భారీ వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయాయి. ప్రస్తుతం పాలన లో ఉన్న కాంగ్రెస్ నాయకులైన ఈ విషయంపై దృష్టి సారించి పోచంపల్లి అంక్సాపూర్ మధ్య వంతెనా కు నిధులు మంజూరు చేసి నూతన నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు చొరవ చూపి ఈ విషయంపై దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు



# చెరువును తలపిస్తున్న అక్లూర్ పాఠశాల

**వేల్పూర్ విశాల భారతి** అక్లూర్ ప్రభుత్వ పాఠశాలలోని ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నీరు చేరడంతో చెరువును తలపిస్తుంది. పాఠశాలకు విద్యార్థులు సెలవు దినం సందర్భంగా రాకపోవడంతో కొద్దిగా ఇబ్బందులు తప్పినప్పటికిని పాఠశాలలో నీరు పూర్తిగా చేరడంతో బడులు పునః ప్రారంభం తర్వాత విద్యార్థులు పాఠశాలకు ఎలా వెళ్తారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి పాఠశాలలో నిలిచిన నీరును తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# వృద్ధాప్య వైద్య శిబిరం

**వేల్పూర్, విశాల భారతి** పచ్చలనడుకూడా గ్రామంలోని ప్రభుత్వ యునాని వైద్యశాల ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి శిబిరాన్ని గ్రామ మాజీ సర్పంచ్ గంగారెడ్డి శిబిరానికి వచ్చిన వైద్యులు ప్రారంభించారు. ఇందులో భాగంగా వృద్ధులకు ప్రాచీన కాలం నాటి వైద్య విధానంలో వృద్ధులకు చికిత్సను అందించినట్లు డిపిఎం వందన తెలియజేశారు. ఇట్టి వైద్య శిబిరానికి వృద్ధులు ఆసక్తి కనబరిచి 139 మంది వృద్ధులకు చికిత్స అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవనీత ఫాతిమా, ఫార్మసిస్టులు, శకుంతల రమేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ హర్షం



**ధర్పల్లి విశాల భారతి:**తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్ట్, అతిథి, పార్ట్ టైమ్ సిబ్బందిని రెన్యువల్ చేస్తూ జీవో విడుదల చేసిన సంధర్భంగా తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ తరపున నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మామిడి.విట్టల్ ప్రభుత్వానికీ ప్రత్యేక దన్యవాదాలు తెలియజేసారు. అదేవిదముగా ఇదివరకు రెగ్యులర్ కాని కాంట్రాక్ట్ జనరల్, వృత్తిపరమైన లెక్చరర్లను రెగ్యులర్ చేయలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామని ఆయన అన్నారు.

# గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు గడువు పొడిగింపు



**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులలో గెస్ట్ లెక్చరర్లుగా పని చేసేందుకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును ఈనెల 6వ తేదీ శుక్రవారం వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో గడువు తేదీని పెంచినట్లు చెప్పారు. కళాశాలలో ఇంగ్లీష్1, కామర్స్ టాక్సేషన్1, బాటనీ1, జువాలజీ2 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55% మార్కులతో పాటు పీహెచ్డీ అర్హత కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. పీహెచ్డీ లేనిపక్షంలో నెట్ అర్హత కలవారికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నెట్ తర్వాత స్లెట్ లేదా సెట్ అర్హత గల వారిని తీసుకుంటామని స్పష్టం చేశారు. పై అర్హతలు గల అభ్యర్థులు లేని పక్షంలో సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55% మార్కులు ఉన్నవారిని పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. డిగ్రీ స్థాయిలో బోధన అనుభవానికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. 6 వరకు దరఖాస్తులు.. 9న డెమో, ఇంటర్వ్యూలు గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు 1వ తరగతి నుంచి డిగ్రీ వరకు బోనఫైడ్ అండ్ కండక్ట్ సర్టిఫికెట్లతోపాటు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, పిహెచ్డి, నెట్, సెట్ తదితర ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లతోపాటు ఆధార్ కార్డు, లోకల్ సర్టిఫికెట్ జిరాక్స్ ప్రతులను దరఖాస్తుతో పాటు జత చేయాలని వివరించారు. ఇట్టి దరఖాస్తులను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కార్యాలయంలో ఈనెల 6వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటల లోపు అందజేయాలని సూచించారు. అభ్యర్థులకు ఈనెల 9వ తేదీన సోమవారం ఉదయం 10 గంటల నుంచి బెల్లంపల్లి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో డెమో, ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 9959239975 లో సంప్రదించాలని కోరారు.





# గీతంలో ఘనంగా 'ఫ్రెషర్స్ డే' వేడుకలు

**పటాన్ చెరు,విశాలభారతి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలో ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు. టెక్నాలజీ, మేనేజిమెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్లలో 202425 విద్యా సంవత్సరంలో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం సీనియర్ విద్యార్థులు దీనిని ఏర్పాటు చేశారు. నూతన విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించడం, వారిలోని సృజనాత్మకతను వెలికితీసి, విద్యార్థుల మధ్య స్నేహాన్ని పెంపొందించి, వారంతా తమ స్వగృహంలోనే ఉన్నాను నే భద్రతా భావనను కలిగించే లక్ష్యంతో ఫ్రెషర్స్ పార్టీని నిర్వహించారు. ఈ యేడాది వేడుకలలో ఆకర్షణీయమైన ర్యాంప్ వాక్, సాంప్రదాయ సమకాలీన నృత్య ప్రదర్శనలు, స్థానిక జానపద బ్యాన్లు, బాలీవుడ్ హిట్లతో కూడిన శ్రావ్యమైన పాటలు, వినోదాత్మక స్కిట్లు విద్యార్థులలో ఉత్సాహాన్నినింపాయి. అందరగా అలంకరించిన ప్రాంగణంలో పసందైన నిందు ఈ వేడుకలను మరపురాని రోజుగా మార్చాయి. ఎంతో వుందిని ఆకట్టుకున్న ర్యాంప్ వాక్ లో విద్యార్థులు తమ చరిష్మా, శైలిని ప్రదర్శించారు. ఇక మిస్టర్ అండ్ మిస్ ఫ్రెషర్స్ ప్రకటన కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురు చూసి, విజేతలను ప్రశంసలతో ముంచెత్తారు. తమ విద్యా లక్ష్యాలను నెరవేర్చుకోవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా, వృత్తి నిపుణులుగా ఎదిగాలని ప్రతి ఒక్కరూ దీక్షబూనాలని మేనేజ్ మెంట్ ప్రతినిధులు ఫ్రెషర్స్ కు సూచించారు. గీతం కుటుంబంలోకి వారికి సాదరంగా స్వాగతించారు. సీనియర్ల నుంచి తమకు లభించిన సాదర స్వాగతానికి ఫ్రెషర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకలను విజయవంతం చేయడానికి వారు చేసిన ప్రయత్నాలను అభినందించారు. ఈ వేడుకల సందర్భంగా ఏర్పడిన స్నేహబంధం గీతంలో శక్తివంతమైన కమ్యూనిటీకి నిదర్శనంగా నిలవడమే గాక, ప్రతి విద్యార్థికి విలువ ఉంటుందని మరోసారి రుజువు అయింది.



# శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

- **పోలీస్ శాఖ సూచనలు ఖచ్చితంగా పాటించాలి**
- **డిసిపి రాజేష్**

**ఆమనగల్లు, విశాలభారతి :** శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలని శంషాబాద్ డిసిపి రాజేష్ అన్నారు. ఆమనగల్, కడ్తాల్ పోలీసుల ఆధ్వర్యంలో ఉత్సవ సమితి నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో శంషాబాద్ డిసిపి హాజరై మాట్లాడారు. మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని, విగ్రహాలు ప్రసిద్ధించే మండపాల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. భారీ విగ్రహాలు ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనానికి సంబంధించిన రూటు మ్యాప్ను ముందే తెలియజేయాలన్నారు. ఊరేగింపుల్లో బాణసంచా ఉపయోగించరాదని, డీజే శబ్దాలు, అస్లీల డాన్సులు నిరోధించాలన్నారు. ట్రాఫిక్కు అంతరాయం కల్గించకూడదన్నారు. పోలీస్ శాఖ సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించుకోవాలని, నిర్వాహకులు ముందుగా పోలీసు అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు ప్రమోద్ కుమార్, శివప్రసాద్ ఎస్ఐలు వెంకటేష్, వరప్రసాద్ ఆయా శాఖ అధికారులు, ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు



# మత్తడి పోస్తున్న చెరువులు

**భీమదేవరపల్లి, విశాల భారతి** భారీ వర్షానికి మండలంలోని చెరువులు, కుంటలు నిండి మత్తడి పోస్తున్నాయి. వర్షానికి పలువురు రైతుల పంటలు నీట మునిగాయి. కాగా, వంగర యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షుడు గజ్జల సురేష్, సామాజిక సేవకురాలు కోడి పాముల సుహాసిని, రైతులతో కలిసి చెరువు మత్తడిపై పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రవి, సదానందం, విజయ్, కవిత, శారద, భాగ్య, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహితం కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలి



**వనపర్తి, విశాల భారతి::**పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పెట్టీ పూజించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. బుధవారం కాలుష్య నియంత్రణ మండలి సహాయ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ డా. విద్యులత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గోడ పత్రికను విడుదల చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన పెద్ద పెద్ద గణపతి విగ్రహాలు నిమజ్జనం చేశాక నీటిలో త్వరగా కరగకపోవడమే కాకుండా నీటి కాలుష్యాన్ని చేస్తుందన్నారు. ఇది పర్యావరణానికి హాని కలిగిస్తుందని అందువల్ల మట్టి గణపతి విగ్రహాలను పెట్టడం సమాజ హితం అవుతుందని తెలిపారు. వనపర్తి జిల్లాలో మట్టి గణపతి విగ్రహాలు పెట్టీ పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఇందులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి ద్వారా వనపర్తి జిల్లాలో 8 అంగుళాల వినాయక మట్టి విగ్రహాలు ఉచితంగా పంచనున్నట్లు అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ డా. విద్యుల్లత తెలిపారు.

# అభివృద్ధికి దూరంగా బంజారా తండా



**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ముత్తారం గ్రామపంచాయతీ పరిధిలోని బంజారా తండా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. గ్రామంలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి.దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి మట్టిరోడ్డు కొట్టుకపోయి దారి పొడుగుతున్న గండ్లు పడడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు.ఏళ్లుగా ప్రభుత్వాలు, పాలకులు మారిన తమ తండా స్థితిగతులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి ఉన్న మట్టిరోడ్డుకు మరమ్మతులు చేయకపోవడంతో పూర్తిగా గుంతలమయంగా మారి వాహనాలు, అంబులెన్స్, ఆటోలు రాలేని పరిస్థితి నెలకొందన్నారు.గ్రామంలో 50కి పైగా కుటుంబాలు నివసిస్తున్నారని చెపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, చొరవ చూపి గ్రామానికి రోడ్డు నిర్మించి, గ్రామంలో మౌలిక వసతు లు కల్పించాలని తండా వాసులు కోరుతున్నారు. ప్రొఫెసర్ జి వీరన్న నాయక్, కోర్ర లక్ష్మణ్ నాయక్, కోర్ర దేవి సింగ్, కొర్ర సంపత్, కొర్ర తిరుపతి, కొర్ర శ్రీనివాస్, గుగులోతు బాలు నాయక్, కొర్ర పాపయ్య నాయక్ ఉన్నారు.



# క్రిటికల్ కేర్ యూనిట్ పనులు పూర్తి చేయాలి

**వనపర్తి, విశాల భారతి::**రూ. 23.75 కోట్ల నిధులతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ ను డిసెంబర్ మాసం చివరి లోగా పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం నర్సింగాయపల్లి వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కలక్టర్ సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆసుపత్రి ప్రాంగణాల్లో వర్షపు నీరు ఉండిపోవడం రోగులు ఇబ్బందులు గురికావడాన్ని దృష్టిలో ఉంచుకుని కలక్టర్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, టి.ఎస్.యం.ఐ.డి.సి అధికారులతో కలిసి పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీని మూసివేసి షాపులు నిర్మించుకోవడాన్ని పరిశీలించిన కలక్టర్ సరైన అనుమతులు లేకుండా నిర్మించిన షాపులను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. భవిష్యత్తులో ఆసుపత్రి పరిసరాల్లో నీరు చేరడం వంటి ఫిర్యాదులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల్లో జె.సి.బితో శుభ్రం చేయించాలని సూచించారు. సెప్టెంబర్ 9వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్, ఓ.పి. రూమ్, హై మాస్క్ లైట్ ప్రారంభించే విధంగా ఏర్పాట్లు చేయాలని టి.జి.యం.ఐ.డి.సి. కార్యనిర్వహక ఇంజనీరు జైపాల్ రెడ్డిని ఆదేశించారు. అక్కడే నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక కాలపరిమితి ఏర్పాటు చేసుకొని ప్రతి రోజూ పూర్తి చేయాల్సిన పనిని నిర్దేశించుకోవాలని సూచించారు. అనంతరం టి. డయగ్నొస్టిక్ హబ్ ను సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఒక చోట సి.టి స్కాన్ మరో చోట ఉండటం సరికాదని దీనిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి మార్చేందుకు ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో లేబర్ రూమ్, పిల్లల వార్డు సందర్శించి వైద్యులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టి.జి.యం.ఐ.డి.సి. కార్యనిర్వహక ఇంజనీరు జైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, వైద్యులు తదితరులు కలెక్టర్ వెంట తదితరులున్నారు.



# పాఠశాలలో భాషా సామర్థ్యాలు పెంపొందించాలి

- **జిల్లా విద్యాధికారి సిహెచ్ వి ఎస్ జనార్ధన్ రావు**

**సైదాపూర్, విశాలభారతి** పాఠశాలలో విద్యార్థుల భాషా సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ విఎస్ జనార్ధన్ రావు అన్నారు. బుధవారం సైదాపూర్ ఎమ్మార్సీ కార్యాలయంలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పిల్లల్లో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను గుర్తించి విద్యార్థులు అన్ని రంగాలలో ఎదిగేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులు అందరిని సంసిద్ధులను చేయాలని ప్రతి పాఠశాలలో విధిగా లైబ్రరీ పీరియడ్ నిర్వహించాలని ఎఫ్ ఎల్ ఎన్, లిప్ కార్యక్రమాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మండలాధికారులు పర్యవేక్షించి పిల్లల అభ్యసనా సామర్థ్యాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు వివరాలు సంబంధిత యాప్ ల లో నమోదు చేయాలని, కలెక్టర్ ఆదేశానుసారం స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం అన్ని పాఠశాలల్లో అమలు చేసి విజయవంతం చేయాలన్నారు. అనంతరం పాఠశాలల వారీగా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే శ్రీనివాస్ రెడ్డి ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి కటా రవీంద్ర చారి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్ ప్రభాకర్ రెడ్డి, పి దేవేందర్ రెడ్డి, ఎల్ సత్యనారాయణ, శ్రీనివాస్ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఐ ఎస్ వరలక్ష్మి, సి ఆర్ పి లు పాల్గొన్నారు అందరూ.



# ప్రభుత్వ భూముల్లో శిఖం కబ్జా చేసిన లేఅవుట్ అనుమతించొద్దు

**వనపర్తి, విశాల భారతి::**ప్రభుత్వ భూమి, చెరువు శిఖం, కాలువల పక్కన ఉన్న లేఔట్ లు అనుమతించబడవని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశమై టి.జి. బిపాస్ ద్వారా వచ్చిన (4)లే అవుట్ దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లేఅవుట్ కు వెళ్ళే అప్రోచ్ రోడ్డు, లే అవుట్ లోపల ఉన్న రోడ్లు ప్రభుత్వానికి గిఫ్ట్ డీడ్ ముందే చేయాలని అదేవిధంగా 10 శాతం స్థలం ప్రభుత్వానికి మార్ట్గేజ్ చేసి ప్రహరీ నిర్మించాలని, అందులో మొక్కలు పెంచాలని సూచించారు. లే అవుట్ లో డ్రెయినేజీ, నిబంధనల మేరకు రోడ్లు, విద్యుత్, తాగు నీటి వసతి ఉండాలని సూచించారు. లే అవుట్ ప్రతిపాదనలు కమిటీ ముందు రాకముందే అదనపు కలెక్టర్ రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, రోడ్లు భవనాలు, విద్యుత్ శాఖ అధికారులు కలిసి సైట్ ఇన్స్పెక్షన్ చేయాలని సూచించారు. చెరువు శిఖం భూమి, బఫర్ ఏరియా, ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూమిలో ఉంటే ముందే గుర్తించి లే ఔట్ తిరస్కరించాలని సూచించారు. నేడు 4 లేఔట్ లు కమిటీ ముందుకు ఆమోదానికి తీసుకురాగా పరిశీలించి ఒక డ్రాఫ్ట్ లేఔట్ ను ఆమోదించి మరో లే ఔట్ ను షరతులతో ఆమోదించారు. మిగిలిన రెండు లేఅవుట్లు వివిధ కారణాలతో పెండింగ్ లో పెట్టారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఇరిగేషన్ ఈ. ఈ మధుసూదన్, రోడ్లు భవనాల డి. ఈ సీతారామ స్వామి, టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్, విద్యుత్ శాఖ ఈ.ఈ, సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా 2లక్షల బహుళ ప్రయోజనాల సహకార వ్యవస్థ

- **కంప్యూటరీకరణకు రూ.654కోట్లు విడుదల**

**హైదరాబాద్, విశాల భారతి:** భారతదేశం అంతటా సహకార సంఘాలను బలోపేతం చేసే వ్యూహాలపై చర్చించేందుకు వివిధ రంగాలకు చెందిన కీలక వ్యక్తులను కలిసి సహకార రంగం అభివృద్ధి స్వయం సమృద్ధి కోసం ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాల సాధికారత"పై దృష్టి సారించే ముఖ్యమైన వాటాదారుల సంప్రదింపులు రాజధానిలో జరిగాయని తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త డాక్టర్ యస్. ఎల్. ఎన్. టి. శ్రీనివాస్ తెలిపారు. ఈ సంప్రదింపులకు సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఆశిష్ కుమార్ భూతాని అధ్యక్షత వహించారు. నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ వంటి జాతీయ ఫెడరేషన్ల ఛైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లతో సహా అదనంగా, దేశవ్యాప్తంగా 200మంది వాటాదారులు శ్రీనివాస్ పాల్గొన్నట్లు పేర్కొన్నారు. "సహకార్ సే సమృద్ధి" (సహకారం ద్వారా శ్రేయస్సు) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా సహకార రంగాన్ని పెంపొందించడానికి ప్రభుత్వ నిబద్ధతను డాక్టర్ భూటాని తన ప్రారంభ వ్యాఖ్యలలో నొక్కి చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి లేదా జనవరి 2025నాటికి దేశంలోని అన్ని పీఏసీఎస్ల డిజిటలైజేషన్ను పూర్తి చేసేందుకు సహకార మంత్రిత్వ శాఖ ట్రాక్లో ఉందని ఆయన ప్రకటించారు. ఈ చొరవ 2లక్షల కొత్త బహుళ ప్రయోజన పీఏసీఎస్లను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశంలోని అండర్ కవర్ ప్రాంతాలు, తద్వారా భారతదేశంలోని ప్రతి మూలకు సహకార సంఘాల పరిధిని విస్తరించింది. వచ్చే ఐదేళ్లలో 2లక్షల కొత్త పీఏసీఎస్లను డెయిరీ, ఫిషరీ కోఆపరేటివ్లుగా అభివృద్ధి చేయడం ఈ ప్రణాళికలో ఉంది. ఈ చర్య గ్రామీణ వర్గాల సాధికారత, వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను పెంపొందించే దిశగా కీలకమైన చర్యగా పరిగణించబడుతుంది.ఒక ముఖ్యమైన ప్రకటనలో, కేంద్ర మంత్రి అమిత్ షా వాగ్దానం చేసినట్లుగా, మొక్కజొన్న కనీస మద్దతు ధర వద్ద కొనుగోలు చేయడానికి మంత్రిత్వ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని మొక్కజొన్న రైతులకు డాక్టర్ భూటానీ తెలియజేశారు. మొక్కజొన్న రైతులందరూ ఇథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్ కింద నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ (ఎన్సిసిఎఫ్),నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (నాఫెడ్) ద్వారా సేకరణ కోసం రైతుల పోర్టల్లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.



# పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యం

**భీమదేవరపల్లి విశాల భారతి** పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని భీమదేవరపల్లి ప్రాజెక్ట్ సీడీపీవో స్వరూప అన్నారు. మండలంలోని మాణిక్యపూర్, ముల్కనూర్ భీమదేవరపల్లి గ్రామాల అంగన్వాడీ కేంద్రంలో పోషక మహోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సీడీపీవో మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీలో అందించే పౌష్టికాహారం తీసుకుని సిబ్బంది సలహాలు పాటిస్తూ.. ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.వంగర పిహెచ్సి డాక్టర్ రుబీనా మాట్లాడుతూ..గర్భిణీలు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని సూచించారు. బాలింతలు పరిశుభ్రంగా ఉండాలన్నా రు. వర్షాకాలంలో తలెత్తే సీజన్ వ్యాధుల పై జాగ్రత్తగా ఉండాలన్నారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరసరమన్నారు. ఈ మేరకు అంగన్వాడి కేంద్రం ముందు అందరితో ప్రమాణం చేయించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందజేసిన పోషకాహారాన్ని మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వంగర పి హెచ్ సి డాక్టర్ రెహమాన్, సూపర్వైజర్ సుశీల, పి హెచ్ ఎన్ వాణి, గ్రామ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# హైడ్రా పేదల జోలికి వెళ్లొద్దు

- **డాక్టర్ ప్రేమ్ కుమార్.**

**సికింద్రాబాద్, విశాలభారతి:**హైడ్రా కబ్జాదారుల, సంపన్నుల, చెరువులను చెరపట్టిన వారి భవనాలను కూల్చడం ఎటువంటి తప్పులేదు కానీ హైడ్రా పేదల జోలికి వెళ్లొద్దని డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో తెలిపారు. పూరి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు వారి జీవనం చాల దుర్భర పరిస్థితుల్లో గడుపుతున్నారని. చెత్త , చెదారం, మురికి వాడల్లో జీవించే వారి గుడిసెలు కూల్చోద్ధని, అవసరం ఐతే వాళ్ళ కి పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఇటీవల మహబూబ్ నగర్ జిల్లా లో మురికీ వాడ ల్లో ఉన్న గుడిసెలను కూల్చి వేయడం, వారి జీవించే హక్కును కాలరాసినట్టే అని వారి జీవిత బాగోగుల గురించి ప్రభుత్వం పునరాలోచించాలని, అత్యంత పేదరికం అనుభవిస్తున్న వారిపై ప్రభుత్వ చర్యలు ఎంత మాత్రం సమంజసం గా లేవని, హైడ్రా పేద, మధ్య తరగతి వాళ్ళ జోలికివెళ్లకూడదని, ఒక వేళ విస్మరిస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అని తెలంగాణా రీసెర్చ్ స్కాలర్స్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఫ్రెండ్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో
# ఘనంగా గురుపూజ దినోత్సవం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, సరస్వతీమాత చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు విశ్వవిద్యాలయ ఆచార్య పీఠాధిపతి, భాషాభివృద్ధి పీఠము వై శ్యామల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు శేరిలింగంపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల,జవహర్ నవోదయ, గురుకుల బాలుర,బాలికల కళాశాలలు, రాయదుర్గ్, కొత్తగూడ, శేరిలింగంపల్లి, మియాపూర్ జిల్లా పరిషత్తు హైస్కూల్స్ కాంప్లెక్స్ ల పరిధిలో గల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులలో 35 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందించి వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ ఈ సమాజంలో కుల మత ప్రాంతాలకు అతీతంగా గౌరవింపబడే వృత్తి అధ్యాపక వృత్తి అన్నారు.వేద కాలం నుండి మాతా, పితృల తరువాత గురువుకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు.విద్యార్థులను అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు నడిపించే వాడే గురువుని, తను ఆర్జించిన విజ్ఞానాన్ని అంతా కూడా శిష్యులకు ధారపోసి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారన్నారు. సృష్టి, స్థితి, లయల నిర్దేశకుడే గురువని,అందుకనే గురు మనదేశంలో సెప్టెంబర్ 5వ తేదీన ఈ గురుపూజా మహోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అసాధారణ ప్రజ్ఞాశాలి, రాజనీతి కోవిదుడు, విద్యావేత్త, ప్రజాస్వామ్య విలువలను నెలకొల్పడంలోనూ, విద్యకు సమున్నత స్థానాన్ని కల్పించడంలో ఆయన చూపిన అయనను చరిత్రలో నిలిచిపోయేలా చేసిందన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రత్న ప్రభగారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో టి.రాఘవేంద్రరావు, వివిధ పాఠశాలల,కళాశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వి.ఫణికుమార్, అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు, జనార్ధన్, పాలం శ్రీను, నేమానివిశ్వశాంతి, జి.వెంకటధర్మసాగర్ , విజయలక్ష్మి, త్రివేణి, మమతా , సత్యవాణి, వరలక్ష్మి, జీవి.రావు, బాలన్న, ఏంఎస్.నారాయణ తదితరులు పాల్గొన్నారు.





# వలస కుటుంబాలకు మౌలిక వసతుల కల్పనకు కృషి

- కాజిపల్లిలో పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన
- బొల్లారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ
- ఓటరు జాబితా ఎస్ఎస్ఆర్ సర్వే పరిశీలన
- బొల్లారం, కాజిపల్లిలో కలెక్టర్ క్రాంతి వల్లూరు పర్యటన



**పటాన్ చెరు,విశాలభారతి:**కాజిపల్లిలోని వలస కుటుంబాలు కాలనీలో మౌలిక వసతులు మెరుగుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బొల్లారం, కాజిపల్లి గ్రామాలలో పర్యటించారు. కలెక్టర్ ముందుగా ఖాజిపల్లి గ్రామంలో జిఎంఆర్ కాలనిలో వలస కుటుంబాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వలస కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వలస కుటుంబాల సమస్యల పరిష్కారం కోసం కావలసిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయనున్నట్లు తెలిపారు. కాలనీలో పాఠశాల నిర్మాణం కోసం స్థల పరిశీల చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి పాఠశాలను తనిఖీ చేశారు. జిన్నారం మండలంలో తాగునీటి ఎద్దడికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బొల్లారం మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా బొల్లారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్నా వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బందిని సూచించారు. సమయపాలన పాటించాలని, వర్షాల కారణంగా వైరల్ ఫీవర్, సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. బొల్లారంలో బిఎల్వోలు సర్వే చేస్తున్న ఓటరు జాబితా ఎస్ఎస్ఆర్ పరిశీలనలో భాగంగా కలెక్టర్ ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితా సర్వే పరిశీలించారు. అనంతరం గ్రామ శివారులోని మాధవానికుంట చెరువును పరిశీలించారు. చెరువు ఎఫ్టిఎల్ పరిధి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు, చెరువులను కాపాడుకోవాలని అన్నారు. గ్రామంలోని రెసిడెన్షియల్ పాఠశాలలో ఎస్ఎస్ఆర్ ఫండ్స్ కింద అవసరమైన మరమ్మత్తు పనులు మౌలిక వస్తువులు కల్పనకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎం&హెచ్ ఓ గాయత్రీ దేవి, తహసీల్దార్ భిక్షపతి, మునిసిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి, బొల్లారం మునిసిపల్ కమిషనర్ మంగతాయారు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## విద్యా కమిషన్ ఏర్పాటు
# చేసిన సీఎంకి ప్రత్యేక కృతజ్ఞతలు

- జిట్టా సునీల్ కుమార్ యాదవ్

**విశాలభారతి,కూకట్ పల్లి:**గాంధీభవన్ లో జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర చైర్మన్ మామిడి రిషికేశ్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి పాల్గొని పిల్లల సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా విద్యా కమిషన్ ఏర్పాటు చేశారని ప్రభుత్వాన్ని హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా జేబీఎం పిల్లల సమస్యల మీద అలుపెరుగని పోరాటం చేస్తున్న కృషికి ఫలితం లభించిందని ఆయన జేబీఎంను అభినందించారు. ఈ సందర్భంగా జేబీఎం రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పిల్లల సమస్యల మీద సానుకూలంగా స్పందిస్తూ విద్యా కమిషన్ ను ఏర్పాటుచేసిన సీఎం రేవంత్ రెడ్డి కి మరియు డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క కి,రాష్ట్ర మంత్రి మండలి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# మాజీ డి.ఎస్.పి సంజీవ్ కుమార్ నుండి రక్షణ కల్పించాలి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**మాజీ డిఎస్పి సంజీవ్ కుమార్ నుండి తమకు రక్షణ కల్పించాలని బిల్డర్స్ సుధాకర్ రాజు,ప్రణవ్ రెడ్డిలో కోరారు. ఈ మేరకు మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ఫ్లాట్స్ కాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై మాజీ డిఎస్పి సంజీవ్ కుమార్ తమపై అకారణంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు.మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ఫ్లాట్స్ లో పి.పద్మజ భర్త పి సంజీవ్ కుమార్ తో 25/ 8/ 2018 లో సర్వే నెంబర్ 78 లోని ప్లాట్ నెంబర్1336,1341 స్క్వేర్ యార్డ్ ల స్థలాన్ని డెవలప్మెంట్ కోసం తీసుకోవడం జరిగిందన్నారు .ఈ భవనం పూర్తి చేయడానికి రెండు సంవత్సరాల సమయం కావాలని అగ్రిమెంట్ సందర్భంలో రాసుకోవడం జరిగిందని తెలిపారు. అయితే కరోనా,ఇతర ఆర్థిక ఇబ్బందుల వలన భవనం పూర్తి చేయడానికి సమయం పట్టిందని, సదురు ప్లాట్లు నోటరీ డాక్యుమెంట్ కలిగి ఉండడం వల్ల,నిర్మాణానికి ఇంకా కొంచెం సమయం పడుతుందని తమ భూయజమాని సంజీవ్ కు తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు.భవనం ఇప్పుడు పూర్తికావస్తున్న సమయంలో మాజీ డిఎస్పి సంజీవ్ కుమార్ తమపై దౌర్జన్యం చేసి తమను ఈ బిల్డింగ్ నుంచి వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రిమెంట్ రాసుకున్న సమయంలో చెరి సగం ఫ్లాట్స్ ఇవ్వాలని ఒప్పంద పత్రం కుదుర్చుకుందామని ఆ ప్రకారం భూ యజమానికి రావాల్సిన వాటిని ఇవ్వడం జరిగిందన్నారు.తమ వాటాకు సంబంధించిన ఫ్లాట్స్ అమ్ముకుంటుంటే ఆయన అడ్డుపడుతున్నారని వారు తెలిపారు.తమపై దౌర్జన్యానికి దిగి,జులుం ప్రదర్శిస్తున్న సంజీవ్ కుమార్ పై మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. తమకు ప్రభుత్వం మాజీ డిఎస్పి సంజీవ్ కుమార్ నుండి రక్షణ కల్పించి న్యాయం చేయాలని బాధితులు వేడుకున్నారు.



# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

- పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**ఇబ్రహీంపట్నం లోని శాస్త్ర గార్డెన్ లో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, ఆదిభట్ల మున్సిపాలిటీ లకు చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మరి నిరంజన్ రెడ్డి ,ఆర్డిఓ అనంతరెడ్డి యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మూడేడ్ల వెంకటరెడ్డి, నర్రే శ్రీశైలం, ముచ్చర్ల సాయికిరణ్,,మూడు మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు,లబ్ధిదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.






## నియోజికవర్గ పాలిటెక్నిక్
# కాలేజీను ఇంజనీరింగ్ కాలేజీగా మార్చుతాం

- శ్రీగణేష్

**విశాలభారతి,కంటోన్మెంట్:**కంటోన్మెంట్ నియోజికవర్గంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను అప్ గ్రేట్ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. నగరంలో పేదవిదార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్న ఈస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేలా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.కాగా ప్రపంచంతో పోటీ పడి సాంకేతిక పరిజ్ఞానంలో దూసుకుపోవాలని విద్యార్థులకు సూచించారు. పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కాలేజీగా రూపాంతరం చేసి మెరుగైన విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో తెలుగు రాష్ట్రాల నుండి విద్యార్థులు ఇక్కడ విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయికి చేరారని తాజాగా ఇంజనీరింగ్ విద్యాను అందిస్తే వందలాది మంది పేద విద్యార్థు జీవితాల్లో వెలుగులు నింపిన వారవుతారని వివరించారు.కాగా కాలేజీలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను వారిని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు న్యాయం చేస్తారని, కావాల్సి విద్యా సౌకర్యాలు అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు.



## వ్యవసాయ మార్కెట్ కమిటీ
# వైస్ చైర్మన్ పదవికి అవకాశం ఇవ్వండి

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి గజ్జి రామకృష్ణ యాదవ్ వినతి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవికి అవకాశం ఇవ్వాలని యాచారం మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) లో బుధవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వినతి అందజేశారు. తను గున్గల్ కు చెందిన వాడినని బడుగు బలహీన వర్గాల చెందిన వాడిని కావడం వల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి కేటాయించి తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఏర్పాటైనప్పటినుంచి నేటి వరకు మండలానికి చైర్మన్ గాని, వైస్ చైర్మన్ గాని ఎప్పుడు అవసరం రాలేదని నాయకులు విన్నవించారు. అందరి కోరిక మేరకు యాచారం మండలానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి రామకృష్ణ యాదవ్ కు కేటాయించాలని నాయకులు ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని రామకృష్ణ యాదవ్, నాయకులు పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, నాయకులు మూడెడ్ల వెంకటరెడ్డి తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.



# వరద బాధితులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

- కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, విశాలభారతి:** వరద ముంపు బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ సఫ్దార్ నగర్ ప్రాంతం నీటిమంపుకు గురైంది. అప్పటినుండి పరిసర కాలనీలన్నీ నీటిలోనే ఉండిపోయాయి.దీంతో అక్కడి ప్రజలు అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో బుధవారం బ్లిస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బాధితులకు పలు పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో వందల మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వరద బాధితులకు పార్టీ తరపున ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు కొనసాగుతాయి అన్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డి ,విట్టల్ రెడ్డి, నరసింహ మస్తాన్ రెడ్డి నయుముద్దీన్ మొయిజుద్దీన్,శివ చౌదరి,బచ్చుమల్లి, సంధ్యా,తదితరులు పాల్గొన్నారు.


# 'పేదల ఇళ్లకు ప్రత్యామ్నాయం చూపాలి'




**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**హైడ్రా పరిధిలోకి వచ్చే పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాలని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జేఏసీ అధ్యక్షుడు బొంగు వెంకటేశ్ డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి రియల్ వ్యాపారం చేసిన వ్యక్తుల నుంచి సొమ్మును రికవరీ చేయాలన్నారు. హైడ్రా ఆహ్వానించదగినదే అయినా... ఇందులో నుంచి పేద, మధ్య తరగతి ప్రజల ఆస్తులకు మినహాయింపునివ్వాలని కోరారు. అధికారులు కాసులకు కక్కుర్తిపడి ఇళ్లకు పర్మిషన్ ఇవ్వడం వల్ల పేదలు నష్టపోయారన్నారు. పర్మిషన్లు ఇచ్చిన అధికారులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు బత్తుల అంజయ్య, వెంకట్ రెడ్డి, జాని రజక, మాదగోని సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఉద్ఘాటన



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరమని అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అర్హులైన లబ్దిదారులు ఎల్వోసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల మేలు కోసమే పనిచేస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతగొని శ్రీకాంత్ గౌడ్ , అనుక శేఖర్ , చిన్నోళ్ల మల్లేష్ , గండికోట రాజు , రామ లింగం , తదితరులు పాల్గొన్నారు.

# ఉమేష్ చంద్ర,ఐపీఎస్ 25 వ సంస్మరణ దినోత్సవం

- డీజీపీ జితేందర్ నివాళ్లు ,అసమానమైన
- అంకితభావానికి నిదర్శనం డీజీపీ



**విశాలభారతి, హైదరాబాద్ బ్యూరో:**పోలీసుల ఉద్యోగం అంటే కత్తిమీద సామువంటిదే.ధైర్య సహాసాలు తప్పనిసరి. ఎంతటి విపత్తు ఎదురైనా ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేసేందుకు వెనకాడరు. ఉద్యోగరీత్య ఎంతటి ఒత్తిల్లు ఎదురైనా సరే చిరునవ్వుతో వాటిని ఎదుర్కొవడం వారికి వెన్నతో పెట్టిన విద్య. ఉద్యోగంలో చేరేందుకు ముందుకు వారు తీసుకున్న శిక్షణ తర్వాత వారు సేవలు అందించేంకు ఎలా ఉపయోగపడిందో స్పష్టంగా తెలియజేస్తుంది. ఇదంతా ఎందుకు అనుకుంటున్నారా? అవును హైదరాబాద్ నడి బొడ్డును కొందరు దుండగల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన ఐపీఎస్ అధికారి ఉమేష్ చంద్ర కోసమే. రాయలసీమలో రౌడీయిజాన్ని లాఠీతో అనచివేశారు. రాష్ట్రంలో నక్సలిజానికి ఎదురుగా నిలిచి నిలువరించాడు. ఇలా ఆయన ఏ ప్రాంతంలో విధులు నిర్వహించినా ఆక్కడి అకతాయిలకు ముకుతాడే అని ప్రజలు బహిరంగంగా చెప్పారు. కానీ ఎస్సార్ నగర్ వద్ద ఆయన కారులో ప్రయాణం చేస్తున్న సయంలో కొందరు ఆయన పై కాల్పులు జరిగి ప్రాణాలు తీశారు.25వ సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకుని, ఎస్సార్ నగర్ లో ఉన్న ఉమేష్ చంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఐపీఎస్ అధికారిగా అసమానమైన అంకితభావంతో తన ప్రాణాలు త్యాగం చేశారని రాష్ట్ర డీజీపీ జితేందర్ కొనియాడారు.

# ఓయూ ప్రొపెసర్స్ కు ఉత్తమ టీచర్స్ అవార్డ్స

- కెఈసి యచ్ విద్యాసాగర్ కు బెస్ట్ టీచర్ అవార్డ్

**సికింద్రాబాద్ ,విశాలభారతి:**ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల బయోమెడికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందినకోయాన విశ్వర్ చంద్ర విద్యాసాగర్ కు రాష్ట్ర ఉత్తమ టీచర్ అవార్డ్ కు ఎంపికయ్యారు. విద్యా సాగర్ గతంలో 2022 వీసీ రీసెర్చ్ అవార్డ్ స్వీకరించారు. పేటెంట్స్ 4 గ్రాంట్స్ , అంతర్జాతీయ ఎస్ సి ఐ జర్నల్ 11 రీసెర్చ్ పేపర్స్ ప్రచురించారు. 11 జాతీయ అంతర్జాతీయ కాన్ఫిరెన్స్ లో పాల్గొన్నారు.పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కు రాష్ట్ర ఉత్తమ టీచర్స్ అవార్డ్ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ , ఎల క్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ECE), విభాగం ప్రొపెసర్ పైడిమర్రి చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ టీచర్స్ కి ఎంపిక ఐయ్యారు. ప్రస్తుతం అయిన ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. అయిన గతంలో ప్రతిష్టాత్మక అవార్డ్ కు ఎంపిక ఐయ్యారు. ఇనిస్ట్యూట్స్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (IETE న్యూ ఢిల్లీ) వారు ప్రదానం చేసే ప్రో.కె.శ్రీనివాసన్ మెమోరియల్ అవార్డ్ 2023 అందుకున్నారు.



ప్రో.పి.చంద్రశేఖర్



ప్రో. విద్యా సాగర్



ప్రో.జి.నరేష్ రెడ్డి

ఈ అవార్డ్స్ ఐఐటి, ఎన్ ఐటి లాంటి సంస్థల్లో పనిచేసే ప్రొపెసర్స్ కు వచ్చేవి అలాంటి అవార్డ్ ప్రో.చంద్రశేఖర్ కు వరించింది. గత ఐదు సంవత్సరాలు బోదన పరిశోధన రంగాల్లో అందిస్తున్న విశేష సేవాలకు గాను అవార్డ్ కు ఎంపిక ఐయ్యారు. అయిన గతంలో విభాగం హెడ్,బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, డెరైక్టర్ ఆఫ్ ఈవ్యాలువేషన్ గా పనిచేశారు.మూడు ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్స్ పూర్తి చేసి మరొక ప్రాజెక్టును చేస్తున్నారు.15 మంది విద్యార్థులకు పీహెచీలు పూర్తి చేశారు. ప్రో. చంద్రశేఖర్ కు పలువురు అధ్యాపకులు, ఉద్యోగు లు, విద్యార్థులు ప్రో. చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

**రాష్ట్ర ఉత్తమ టీచర్ గా ప్రో.జి.నరేష్ రెడ్డి**

ఓయూ కామర్స్ ప్రొపెసర్ ,ప్రస్తుత టీఎస్ సెట్ సభ్య కార్యదర్శి ప్రో.జి.నరేష్ రెడ్డి రాష్ట్ర ఉత్తమ టీచర్ అవార్డ్ కు ఎంపిక ఐయ్యారు.గతంలో ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి వరకు టీఎస్ సెట్ సమన్వయ కర్తగా పనిచేశారు. ప్రస్తుతం అయిన ఓయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా పని చేస్తున్నారు. పలువురు అయిన కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# సమస్యలపై కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి,విశాలభారతి :**కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు సమస్యలపై బస్తి దవాఖానాలు కొరకు, అలాగే కూకట్ పల్లి నియోజక వర్గం లోని పేద ప్రజల ఇళ్లకు జారీ చేసిన నోటీసులను ఉప సంహారించుకోవాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ను వినతి పత్రం సమర్పించారు. అలాగే టి.ఎస్ హౌసింగ్ బోర్డు నుంచి స్థలము హ్యాండ్ ఓవర్ చేసుకొని హై స్కూల్ కోసం కేటాయింపు కొరకు అల్లాపూర్ సర్వే నెంబర్ 18 లోని ప్రభుత్వ స్థలము జిల్లా పరిషత్ హై స్కూల్ కోసము కేటాయించాలని వినతి పత్రంలో కోరారు . ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి , పండాల సతీష్ గౌడ్, సభిహ గౌసుద్దీన్, జూపల్లి సత్యనారాయణ, మందాడి శ్రీనివాస్ రావు , మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవికి అవకాశం ఇవ్వండి

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి గజ్జి రామకృష్ణ యాదవ్ వినతి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవికి అవకాశం ఇవ్వాలని యాచారం మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) లో బుధవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో కలిసి వినతి అందజేశారు. తను గున్గల్ కు చెందిన వాడినని బడుగు బలహీన వర్గాల చెందిన వాడిని కావడం వల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి కేటాయించి తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఏర్పాటైనప్పటినుంచి నేటి వరకు మండలానికి చైర్మన్ గాని, వైస్ చైర్మన్ గాని ఎప్పుడు అవసరం రాలేదని నాయకులు విన్నవించారు. అందరి కోరిక మేరకు యాచారం మండలానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి రామకృష్ణ యాదవ్ కు కేటాయించాలని నాయకులు ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని రామకృష్ణ యాదవ్, నాయకులు పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, నాయకులు మూడెడ్ల వెంకటరెడ్డి తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

# మట్టి వినాయకులను పూజించాలి

- జింకల భాస్కర్



**పాలకీడు, విశాలభారతి:** వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో మరియు పట్టణాల్లో పెద్ద ఎత్తున యువత వినాయక చవితి వేడుకలను జరుపుకుంటారు.కానీ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులనే ప్రతిష్టించుకొని, నిమజ్జనం జరుపుకోవాలని సామాజిక కార్యకర్త జింకల భాస్కర్ కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాలు నిమజ్జనం చేసిన తర్వాత నీరు కలుషితమై కలరా,టైఫాయిడ్ మరియు సీజనల్ వ్యాధులు మరియు రైతులకు పంట పొలాల్లో దిగుబడి కూడా తగ్గిపోతుందని అన్నారు. ఈ సారి వర్షాలు ఎక్కువ గా వస్తుండడం తో వరదలు వస్తున్న కారణం గా ప్రజలు అనారోగ్య బారిన పడకుండా మట్టి వినాయకులకే ఎక్కువ ఆసక్తి చూపాలని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం నడుం బిగించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాలకు ఎటువంటి పర్మిషన్ కూడా ఇవ్వకుండా సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఈ సందర్భంగా కోరారరు. మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసే వారిని ప్రభుత్వం ప్రోత్సహించే విధంగా కృషి చేయాలని కోరారు.



# అక్రమ మద్యం ధ్వంసం

**పాలకీడు, విశాలభారతి:** నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో 24 ఎక్సైజు యాక్ట్ కేసెస్ లలో సీజ్ అయిన ఐడి లిక్కర్ 18 లీటర్లు, ఐయంయఫ్ యల్ 27 లీటర్లు , బీర్లు 87 లీటర్లు వాటి మొత్తం విలువ 71,700 లను డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీ లక్ష్మ నాయక్ వారి ఆధ్వర్యంలో పై వాటిని ధ్వంశం చేయడమైనది. కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జీ నాగార్జున రెడ్డి, అండ్ యస్ ఐ నేరేడుచర్ల ఎ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.



# వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

**నడిగూడెం, విశాలభారతి:** ప్రతిసారి భారీ వర్షాల నేపద్యంలో బస్టాండ్ చెరువు నుండి సారంగేశ్వర చెరువు వరకు ఉన్న వరద కాలువకు నిధులు మంజూరు చేసి అవసరమైన చోట బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తామని కోదాడ శాసనసభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన ఎస్సీ, బీసీ కాలనీలను వరద కాలవను బుధవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.మండల కేంద్రంలో ప్రతి ఏడాది వరదలు వచ్చినప్పుడు గ్రామంలోని ఎస్సీ బీసీ కాలనీ లు నీటిలో మునిగిపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం కొరకు నిధులు మంజూరు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ అలుగు అలుగును బీసీ కాలనీ ఎస్సీ కాలనీలో కల్వర్టు బ్రిడ్జిలను పరిశీలించి వరద బాధితులను పరామర్శించారు. కాలవ ఆక్రమణ గురై వెడల్పు లేక లోతు లేకపోవడం కల్వర్టులు సరిగ్గా లేకపోవడం వల్ల ప్రతిసారి వరదలు గ్రామ మీదకు వచ్చి నష్టపోతున్నామని ఎమ్మెల్యేకు బాధితులు వివరించారు.వరద కాలువకు నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపించామని నిధులు వెంటనే మంజూరు చేసి పనులు చేపట్టి భవిష్యత్తులో ఎలాంటి వరదలు గ్రామం వైపు రాకుండా పక్క ప్రణాళికలు చేపట్టి కాల్వ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధికారులు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేటలో చిన్నారిపై వీధి కుక్కల దాడి



**చిగురుమామిడి, విశాల భారతి**చిన్నా పెద్దలు అని తేడాలేకుండా వీధి కుక్కల దాడి రాష్ట్రంలో రోజు రోజుకు పెరిగిపోతుంది.కుక్కల దాడుల్లో చిన్న పిల్లలు మరణించిన సందర్భాలు అనేకం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. మనుషుల ప్రాణలు అంటే లెక్కలేకుండా పోతుందని పలువురు ఆవేదన చెందుతున్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో వీధి కుక్కల కక్కేర్ల శ్రీహన్సిక అనే చిన్నారిని కర్కశంగా దాడిచేసి గాయపరిచాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కక్కేర్ల శ్రీనివాస్ కూతురు శ్రీహన్సిక అనే చిన్నారి రోడ్డుపై నుండి ఇంటికి వస్తుండగా ప్రభుత్వ పాఠశాల దగ్గరకు రాగానే ఒక్కసారిగా వీధి కుక్కల గుంపు చిన్నారిపై దాడి చేయడంతో కేకలు వేయడంతో అక్కడ రోడ్డుపై వెళుతున్న గ్రామస్తులు గమనించి వాటిని వెల్లగొట్టారు.కుక్కలు దాడి చేయడంతో చిన్నారికి కన్ను పై భాగంలో విపరీతంగా గాయం అయ్యి తీవ్ర రక్తస్రావం కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు.



# బాధితులకు మనోధైర్యం నింపిన జిల్లా కలెక్టర్

- పారిశుద్ధ్యం, వైద్యం, అంతర్గత రోడ్లు మరమ్మత్తులు, బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**మరిపెడ, విశాలభారతి:** మరిపెడ మండలం పురుషోత్తమయి గూడెం, బాలిని ధర్మారం, సీతారాం తండ, ఉల్లేపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయి లో విస్తృతంగా పర్యటించి అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ బుధవారం మరిపెడ మండలం బాలిని ధర్మారంలో (30) కుటుంబాల గృహాలుల ను సందర్శించి జరుగుతున్న సహాయక చర్యలు ఇంటింటి సర్వే పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సీతారరాం తండా,* లో పరిశుభ్రత, వైద్య శిబిరాల నిర్వహణపై అధికారులకు తగు ఆదేశాలు సూచనలు జారీ చేశారు, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.త్రాగునీరు, భోజనం వసతి కల్పించారు, బాధితులతో స్వయంగా మాట్లాడుతూ అందుతున్న సహాయక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉల్లేపల్లి గ్రామం లో చేపడుతున్న సర్వే, బాధితులకు అందిస్తున్న సేవలను మరింత వేగంగా అందించాలని, వారి యొక్క అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



# పలు గ్రామాలలో వైద్య ఆరోగ్య శిబిరాలు

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- డాక్టర్ గూగులోతు రవి

**డోర్నకల్, విశాలభారతి:** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మండలంలో సీతారాం తండ, బాలిం ధర్మారం,ఉల్లేపల్లి,గిరిపురం, ఎల్లంపేట గ్రామాలలో మరియు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ గురుకులల్లో వైద్యశిబిరాలు నిర్వహించడం జరిగింది.ఈ శిబిరాల్లో మొత్తం 230 మందికి పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ప్రజలు ఈ సీజన్ లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమలు, ఈగలు ఇంటి పరిసరాల్లో లేకుండా జాగ్రత్త పడాలని, జ్వరాలు ఏమైనా వస్తే స్థానిక వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సౌజన్య,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, సిరి, సాయి శ్రీ,సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు,నర్సయ్య , పద్మ, రాములమ్మ, తులసి, మోహినమ్మ, నాగమణి, శ్రీదేవి ఝాన్సీ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# రేఖ తిరపయ్య మృతి పార్టీకి తీరని లోటు

- వక్కవంతుల ప్రభాకర్ రావు మాజీ సర్పంచ్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు



**కోదాడ, విశాలభారతి:** రేఖ తిరపయ్య మృతి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీకి తీరని లోటు అని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు, కొక్కిరేణి మాజీ సర్పంచ్ రావు, డి రవి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన రేఖ తిరపయ్య మృతదేహానికి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కృషి చేశాడని ప్రజా ఉద్యమాలలో భాగస్వాములై ముందుండి నడిచారని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేశారని కొనియాడారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం చనిపోవడం బాధాకరమైన విషయం అని వారు అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు రేఖ తిరపయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ శాఖ నాయకులు డి సైదా, బ్రహ్మం, కోటయ్య, యల్లవుల సైదులు, కోటయ్య, గడ్డం సైదులు, కళింగ రాజు, చిన్న వెంకన్న, వీరయ్య పాల్గొన్నారు.



# నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలి

- కొత్తపల్లి శివకుమార్ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి

**పాలకీడు, విశాలభారతి:** రాష్ట్రంలో గత 5,6 రోజుల నుండి విస్తృతంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు సీఎం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని పెంచాలని కోరుతూ నేరేడుచర్ల జరిగిన మాస్ లైన్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో కురిసిన అతి భారీ వర్షాల వల్ల నష్టపోయిన వారికి ఎగరానికి 10000 చొప్పున సీఎం ప్రకటించారు. కానీ పదివేలనేవి వాళ్ళ కనీస అవసరాలు కూడా తీర్చలేవని అన్నారు. ఒక ఎకరం పొలం సాగు చేయాలంటే మినిమం 20 వేల రూపాయల ఖర్చు వస్తుంది. కాబట్టి సీఎం ఆలోచించి నష్టపోయిన ప్రతి ఎకరాకు 30 వేల రూపాయల నష్ట పరిహారాన్ని కట్టియాలని అన్నారు. అదేవిధంగా కోల్పోయిన వారికి యుద్ధ ప్రాతిపదికన ఇల్లు నిర్మించాలని, వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికి 20,000 నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఈ అకాల వర్షాల వల్ల రాష్ట్రంలో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి కాబట్టి ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పరిచి ఎప్పటికప్పుడు ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని కోరారు. కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగ్ల వెంకన్న, హుజూర్నగర్ మాస్ లైన్ పార్టీ జిల్లానాయకులు నియోజకవర్గ కన్వీనర్ వాసపల్లయ్య,ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు సయ్య ద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్,పి డి ఎస్ యు హుజూర్నగర్ నాయకులు రెడ్డిపల్లి వినయ్, పి ఓ డబ్ల్యు నియోజకవర్గ చందబోయిన లక్ష్మి పావని, ఉపాధ్యక్షురాలు పావని, సత్తెమ్మ మరియమ్మ, మల్లేశ్వరి,రజాక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# 35-చిన్న కథ కాదు' అందరికీ పర్శనల్ గా కనెక్ట్ అవుతుంది

**: ప్రీరిలీజ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని**

నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్."35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది."35-చిన్న కథ కాదు"సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. నేచురల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్ గా హాజరైన ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ..."35-చిన్న కథ కాదు' సినిమా చూశాను. నేను ఈమధ్య కాలంలో చూసిన మోస్ట్ బ్యూటీఫుల్ తెలుగు సినిమా 35-చిన్న కథ కాదు. ప్రతి అమ్మ ప్రతి నాన్న వాళ్ళ పిల్లలని తీసుకు వెళ్ళాల్సిన సినిమా. అందరికీ పర్శనల్ గా కనెక్ట్ అవుతుంది. ఒకరోజు స్కూల్ మిస్ అయినా పర్వాలేదు. ఆ రోజు స్కూల్ లో నేర్చుకున్నదానికంటే ఈ సినిమాలో ఎక్కువ నేర్చుకుంటారు. అరుదుగా వచ్చే మంచి సినిమాలివి. తెలుగు ఆడియన్స్ ఇలాంటి పాజిటివిటి, ఫ్రెష్ నెస్ ని చూసినప్పుడు ఎప్పుడూ ప్రోత్సహిస్తారు. ఈ సినిమాని కూడా గొప్పగా ఆదరిస్తారనే నమ్మకం వుంది. సెప్టెంబర్ 6 తర్వాత సినిమా సక్సెస్ స్టోరీ చిన్న కథ కాదు. అందరూ గొప్పగా పెర్ఫామ్ చేశారు. వివేక్, నికేత్ గ్రేట్ వర్క్ ఇచ్చారు. ఇండియాలోని మంచి మంచి టెక్నిషియన్స్ ఒక సినిమా చేస్తున్నారు. ఈ టీం అంతా ఒక సినిమా చేస్తున్నారంటే నా బెత వీళ్ళపైనే వుంటుంది. బ్యూటీఫుల్ సినిమా తీశారు. విశ్వ చాలా మెచ్యూరిటీతో పెర్ఫామ్ చేశాడు. తను మరెన్నో గొప్పగొప్ప సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. దర్శి ఎంచుకున్న కంటెంట్ బావుటుంది. తనని చూస్తే తెలుగు అమీర్ ఖాన్ అనిపిస్తుంది. ఇందులో ఇరకొట్టాడు. వివేక్ తన సౌండ్ ట్రాక్ తో సినిమాని నిలబెట్టేయగలడు. ఇలాంటి సినిమాలు తను ఎక్కువ చేయాలి. నంద కిషోర్ గారిలో హానెస్ట్ వుంది. అది ఈ సినిమాలో కనిపించింది. అద్భుతమైన యాక్టింగ్ రాబట్టాడు. సృజన్ సినిమా పిచ్చోడు. ఇలాంటి సినిమాలు మరో వంద సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. ప్రతి అమ్మ నాన్న ఇది మనమే కదా అనుకుంటారు. పిల్లల్ని తీసుకొని థియేటర్స్ కి వెళ్ళండి. సెప్టెంబర్ 6న ఒక సక్సెస్ స్టోరీ చూడబోతున్నారు. అది చిన్న కథ కాదు' అన్నారు.



# 'దేవర' నుంచి థర్డ్ సాంగ్ రిలీజ్


మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'దేవర'. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అనేక సంచలనాలను క్రియేట్ చేస్తోంది. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్నఈ చిత్రంలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. 'దేవర' సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన 'ఫియర్ సాంగ్..', 'చుట్టమల్లె..' సాంగ్స్ ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్‌ను రాబట్టుకోవటమే కాకుండా సినిమాపై ఉన్న అంచనాలను నెక్ట్స్ రేంజ్‌కు తీసుకెళ్లాయి. సంగీత దర్శకుడు అనిరుద్ రవిచందర్ సైతం ట్వీట్స్‌తో అంచనాలను పెంచేస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్రం నుంచి 'దావుడి..' అనే వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఎన్టీఆర్ డాన్స్ గురించి ఆడియెన్స్‌కు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మరోసారి ఈ పాటలో తారక్ డాన్స్ ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్‌తో అదరగొట్టేశారు. దీంతో ఈ పాట సినిమాపై అంచనాలను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లింది. అనిరుద్ కంపోజ్ చేసిన ట్యూన్ ప్రతీ ఒక్కరినీ డాన్స్ చేసేలా చేస్తోంది. ఇన్‌స్టెంట్ చార్ట్ బస్టర్‌గా నిలిచిన ఈ పాట మిగిలిన పాటలపై ఎక్స్‌పెక్టేషన్స్‌ను పెంచేసింది. అనిరుద్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. పెప్పీ బీట్స్‌కు ఆయనెలాంటి సంగీతాన్ని అందిస్తారో అందరికీ తెలిసిందే. దేవరలో దావుడి సాంగ్‌ను వావ్ అనిపించేలా కంపోజ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి తెలుగులో రాసిన ఈ పాటను తమిళంలో విఘ్నేష్ శివన్, హిందీలో కౌసర్ మునీర్, కన్నడలో వరదరాజ్ చిక్‌బల్లాపుర, మలయాళంలో మాన్‌కొంబు గోపాలకృష్ణ రాశారు.



# 'విశ్వం' శ్రీ డెఫినెట్ గా మంచి హిట్ అవుతుంది

## టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో గోపీచంద్

డైరెక్టర్ శ్రీను వైట్ల కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను డీల్ చేయడంలో ఎక్స్ పర్ట్. ముఖ్యంగా కామెడీని హ్యాండిల్ చేయడంలో దిట్ట. మాచో హీరో గోపీచంద్ తో శ్రీను వైట్ల రూపొందిస్తున్న స్టైలిష్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'విశ్వం'. ప్రమోషన్స్‌ను కిక్ స్టార్ట్ చేస్తూ మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్ నరేష్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైయింది. గోపీచంద్, కావ్యా థాపర్ పాత్రల పరిచయం, వారి క్యారెక్టర్స్ లో కామెడీ స్పార్క్ ఆకట్టుకున్నాయి. టీజర్ లో ప్రముఖ నటీనటులతో కామెడిక్ సీన్స్ హిలేరియస్ గా వున్నాయి, టీజర్ చివరి భాగంలో యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి. ఎంటర్‌టైన్‌మెంట్ ,యాక్షన్‌ని ఎఫెక్టివ్‌గా బ్యాలెన్స్ చేస్తూ హైలీ ఎంటర్‌టైనింగ్ టీజర్ ని ప్రజెంట్ చేశారు శ్రీను వైట్ల. డైలాగ్‌లు, కామెడీ, యాక్షన్ బ్లెండ్ మంచి కమర్షియల్ ఔటింగ్ ని ప్రామిస్ చేస్తున్నాయి. గోపీచంద్ అల్ట్రా స్టైలిష్‌గా కనిపించారు. తన ఇంటెన్సిటీతో కామెడీని బ్లెండ్ చేసే పాత్రలో మెరిశారు. కావ్య థాపర్ తన గ్లామర్‌తో ఆకట్టుకోగా, నరేష్, వెన్నెల కిషోర్, మిగతా నటులు వినోదాన్ని అందించారు. కెవి గుహన్ సినిమాటోగ్రఫీ ప్రత్యేకంగా నిలిచింది, చైతన్ భరద్వాజ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథకు మరింత డెప్త్ ని జోడించింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్ పై నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ మూవీ నిర్మాణ విలువలు టాప్ క్లాస్ లో వున్నాయి. శ్రీనువైట్ల బ్లాక్‌బస్టర్స్‌కు పని చేసిన గోపీ మోహన్ స్క్రీన్‌ప్లే రాశారు. అమర్‌రెడ్డి కుడుముల ఎడిటర్, కిరణ్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. "విశ్వం" అక్టోబర్ 11న దసరాకి విడుదల కానుంది, పండగ సీజన్‌లో ఇది పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వుండబోతోంది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో గోపీచంద్ మాట్లాడుతూ.. విశ్వ ప్రసాద్ గారికి థాంక్ యూ. ఆయన లేకపోతే ఈ సినిమా ఇంత స్మూత్ గా అయ్యేది కాదు. శ్రీనువైట్ల గారితో సినిమా చేయాలని చాలా ఇయర్స్ నుంచి అనుకుంటున్నాను. వన్ ఇయర్ బ్యాక్ ఆయన్ని ఓ పార్టీలో కలవడం, సినిమా చేద్దామని అనుకోవడం, అక్కడి నుంచి మా జర్నీ స్టార్ట్ అయ్యింది. నేను చాలా మంది డైరెక్టర్స్ తో వర్క్ చేశాను. శ్రీను వైట్ల గారు కంఫర్ట్ బుల్, హీరో డైరెక్టర్. హీరోని ఎలా చూపించాలనే కంప్లీట్ క్లారిటీ వున్న డైరెక్టర్' అన్నారు




# 'ANR 100 - కింగ్ ఆఫ్ ది సిల్వర్ స్క్రీన్' ఫిల్మ్ ఫెస్టివల్‌ను అనౌన్స్ చేసిన ఫిలిం హెరిటేజ్ ఫౌండేషన్

డియా, 4 సెప్టెంబర్ 2024- ఈ ఏడాది సెప్టెంబర్ 20న నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు100వ జయంతిని పురస్కరించుకుని, నాట్ ఫర్ ప్రాఫిట్ ఆర్గానైజేషన్ ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్ 'ANR 100 - కింగ్ ఆఫ్ ది సిల్వర్ స్క్రీన్' పేరుతో ఫిల్మ్ ఫెస్టివల్ ని అనౌన్స్ చేసింది. ఇండియన్ సినీ లెజెండ్ కు నివాళులు అర్పిస్తుంది. ఈ ఫెస్టివల్‌లో హైదరాబాద్, ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగళూరు వంటి ప్రధాన మెట్రో నగరాలతో పాటు వరంగల్, కాకినాడ, తుమకూరు, వడోదర, జలంధర్, రూర్కెలా వంటి స్మాల్ సిటీస్ సహా 25 నగరాల్లో సెప్టెంబర్ 20 - 22, 2024 నుండి 10 రిస్టోర్డ్ ANR క్లాసిక్స్ ప్రదర్శించనున్నారు . ఈ ఫిల్మ్ ఫెస్టివల్ లో లెజెండ్ ANR యొక్క వెర్సటైల్, పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ లు మరోసారి బిగ్ స్క్రీన్ చూసే ప్రత్యేక అవకాశం దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులకు ఉంటుంది. 'దేవదాసు' (1953), 'మిస్సమ్మ' (1955) 'మాయాబజార్' (1957), 'భార్య భర్తలు' (1961), 'గుండమ్మ కథ' (1962), 'డాక్టర్ చక్రవర్తి' (1964), 'సుడిగుండాలు' (1968), 'ప్రేమ్ నగర్' (1971), 'ప్రేమాభిషేకం' (1981) 'మనం' (2014) సహా ANR ల్యాండ్‌మార్క్ మూవీస్ ప్రదర్శించనున్నారు. ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్, అక్కినేని నాగేశ్వరరావు కుటుంబం NFDC – నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్ ఆఫ్ ఇండియా, PVR-Inox సహకారంతో దేశవ్యాప్తంగా ఈ ఫెస్టివల్స్ నిర్వహిస్తోంది. ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్ ఫిల్మ్ మేకర్, డైరెక్టర్ శివేంద్ర సింగ్ దుంగార్‌పూర్ మాట్లాడుతూ.. "అమితాబ్ బచ్చన్, దిలీప్ కుమార్, దేవ్ ఆనంద్ రెట్రోస్పెక్టివ్‌ల భారీ విజయం తర్వాత, తెలుగు సినీ లెజెండ్ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గౌరవార్థం ఈ ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ ఫెస్టివల్‌ను ప్రదర్శించడం మాకు చాలా ఆనందంగా ఉంది. 1953 నుండి 2014 వరకు సినిమాల ఎంపికలో ANR బిగ్గెస్ట్ హిట్‌లు ఉన్నాయి, అవి యాక్టర్ గా ANR అద్భుతమైన ప్రదర్శన చూసే అవకాశాన్ని ప్రజలకు అందిస్తాయి . మన సినిమా వారసత్వాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. మేము అన్ని ప్రాంతాల నుండి భారతీయ సినిమా యొక్క విభిన్న వారసత్వాన్ని ప్రదర్శించడానికి కట్టుబడి ఉన్నాము . ఈ రెట్రోస్పెక్టివ్‌లలో మోడరన్ ప్రేక్షకులు క్లాసిక్ చిత్రాలను ఎంతగా ఇష్టపడుతున్నారో మేము చూశాము, అనేక స్క్రీనింగ్స్ హౌస్ ఫుల్ కావడం ఆనందంగా వుంది' అన్నారు.



# నా కెరీర్ లో ఏ సినిమాకి రానంత రెస్పాన్స్, లవ్ 'సరిపోదా శనివారం'కి వచ్చింది

**మ్యూజిక్ డైరెక్టర్ జేక్స్ బెజాయ్**

నేచురల్ స్టార్ నాని, క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ బ్లాక్ బస్టర్ మూవీ 'సరిపోదా శనివారం'. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా, SJ సూర్య పవర్ ఫుల్ రోల్ నటించిన ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్ , భారీ కాన్వాస్‌తో నిర్మించారు. ఆగస్ట్ 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని, హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా సినిమాకి చార్ట్ బస్టర్ మ్యూజిక్ అందించిన సెన్సేషనల్ కంపోజర్ జేక్స్ బెజాయ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. మలయాళం, తమిళ్, హిందీ, తెలుగు భాషల్లో ఇప్పటివరకూ అరవైకి పైగా సినిమాలు చేశాను. ఏ సినిమాకి రానంత ప్రేమ, రెస్పాన్స్ ఇప్పుడు ఈ సినిమాతో వచ్చింది. కంటిన్యూగా మెసేజులు వస్తున్నానే వున్నాయి. అద్భుతంగా వుందని చెబుతున్నారు. ప్రేక్షకులని ఎంటర్ టైనర్ చేస్తే ఎంత లవ్ ఇస్తారో ఈ సినిమాతో చూశాను. ఈ సక్సెస్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. దుల్కర్ తో చేసిన 'కింగ్ ఆఫ్ కొత్త తర్వాత ఈ సినిమా కథ విన్నాను. నాని గారికి, డైరెక్టర్ వివేక్ ఆత్రేయకి ఆ సినిమా ట్రాక్స్ నచ్చాయి. వివేక్ 'సరిపోదా శనివారం' కథ చెప్పినప్పుడు చాలా కొత్తగా ఎక్సైటింగ్ గా అనిపించింది. చాలా బ్యూటిఫుల్ కమర్షియల్ లైన్ ఇది. ముఖ్యంగా విలన్ క్యారెక్టర్ ఆర్క్ వండర్ఫుల్ గా ఉంది. కథ విన్నప్పుడే అరిదిపోయిందనిపించింది. వివేక్ కన్విక్షన్ నన్ను ఎక్సయిట్ చేసింది. మొదట అనౌన్స్ మెంట్ వీడియో గా అన్ అన్ చైన్డ్ ట్రాక్ చేశాం. దానికి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అదొక సూపర్ హీరో మూడ్ వచ్చింది. తర్వాత నాని గారు, సూర్య బర్త్ డేస్ కి రిలీజైన స్పెషల్ ట్రాక్స్ కి కూడా చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ థీమ్స్ ఈ సినిమా ఎలా వుంటుందో ప్రజెంట్ చేశాయి. ఇవన్నీ ఆడియన్స్ కి ముందే రిజిస్టర్ అయ్యాయి. దీంతో నా వర్క్ ఇంకా ఈజీ అయ్యింది. గరం గరం, ఉల్లాసం, సరిమప, భగ భగ నెంబర్స్ కి ట్రెమెండస్ రెస్పాన్స్ వస్తోంది. చాలా హ్యాపీగా వుంది.



# The GOATలో నన్ను నేను రిలేట్ చేసుకునే క్యారెక్టర్ చేశాను

దళపతి విజయ్, క్రియేటివ్ డైరెక్టర్ వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ The GOAT (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్). మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటించింది. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్ సురేష్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్‌ను గ్రాండ్ గా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్ తో నేషనల్ వైడ్ గా ఈ సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. 'The GOAT' సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మీనాక్షి చౌదరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. విజయ్ గారితో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. విజయ్ గారు పాలిటిక్స్ కి ఎంటర్ అయ్యే ముందు చేసిన లాస్ట్ సినిమా ఇది. ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అమెజింగ్ ఎక్స్ పీరియన్స్. సినిమా రిలీజ్ కోసం చాలా ఎక్సయిటింగ్ గా ఎదురుచూస్తున్నాను. డైరెక్టర్ వెంకట్ ప్రభు గారు ఈ క్యారెక్టర్ కోసం అప్రోచ్ అయ్యారు. లుక్ టెస్ట్ చేసిన తర్వాత క్యారెక్టర్ కి పెర్ఫెక్ట్ అని సెలెక్ట్ చేశారు. నాది యంగ్ మోడరన్, కాలేజ్ గోయింగ్ గర్ల్ క్యారెక్టర్. వెరీ ఫన్ అండ్ లవింగ్ గా వుంటుంది. నా పర్శనల్ లైఫ్ లో కూడా రిలేటబుల్ క్యారెక్టర్ ఇది. ఈ సినిమాలో ప్రతి క్యారెక్టర్ కి ఒక లేయర్ వుంటుంది. కథలో నా క్యారెక్టర్ కి చాలా ఇంపార్టెన్స్ వుంటుంది.సినిమా చాలా ఎక్సయిటింగ్ గా వుంటుంది. ఈ ఇద్దరితో వర్క్ చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఇద్దరూ చాలా క్రమశిక్షణ గల హీరోస్. సెట్స్ లో అందరినీ సమానంగా గౌరవిస్తారు. వారితో వర్క్ చేయడం లైఫ్ టైం ఆపర్చ్యునిటీ. స్నేహ, లైలా లాంటి సినియర్స్ తో వర్క్ చేయడం గ్రేట్ లెర్నింగ్ ఎక్స్ పీరియన్స్. కెరీర్ బినింగ్ లోనే ఇలాంటి అవకాశం రావడం ఆనందంగా వుంది. అందరూ నన్ను చాలా కేర్ గా చూసుకున్నారు. వెంకట్ ప్రభు గారు కూల్ పర్శన్. చిల్ గా వుంటారు. ఆయన ఫిల్మ్ మేకింగ్ యూనిక్ గా వుంటుంది. చాలా సపోర్టివ్ గా వుంటారు. ఆయనతో వర్క్ చేయడం వెరీ న్యూ ఎక్స్ పీరియన్స్.

Published by Rajini Pagilla on beh